# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 27 మార్చి 2023


## కోడూరులో కుండపోత వర్షం

**- అకాల వర్షాలతో దెబ్బతిన్న పండ్ల తోటలు**



**ఓబులవారిపల్లె, మార్చి 26, ప్రభాతవార్త:** రైల్వేకోడూరు నియోజకవర్గంలోని 10 మండలాల్లో కుండపోత వర్షం కురిసింది. వేసవిలో కూడా శీతాకాలాన్ని తలపించింది. 8వ నెలలో కురిసి నట్లు భారీగా వర్షం కురవడంతో కొంత మంది రైతుల్లో, ప్రజల్లో సంతోషం ఉన్నా మరికొంత మంది మామిడి, అరటి, అంతర పంటల రైతులలో ఆవేదనతో కూడిన ఆందోళన నెలకొంది. ఈ ఏడాది అకాల వర్షాలతో మామిడి రైతులు లబోదిబోమంటూ మామిడి కాయ ఈ ఏడాది కరవే అని ఆందోళన చెందుతున్నారు. పూత విపరీతంగా పూసి ఆశించిన పంట వస్తుందని మామిడి రైతులు ఆశలు అడియాశలయ్యాయనే చెప్పవచ్చు. ఈ అకాల వర్షాలు రైతు లకు అంత మేలు చేసేవి కావని పలువురు భావిస్తున్నారు. ఏది ఏమైనా వేసవిలో శీతాకాలం తరలిం చడంతో కొందరు ప్రజలు వేడి ఎక్కువగా ఉండడంతో ఈ వర్షాల వల్ల చల్లదనాన్ని చూరగొనడంతో కొంత మంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతులు మాత్రం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వీర జవాన్లను గుర్తుంచుకోవాలి

**జెడ్పి చైర్మన్ఆమర్నాద్రెడ్డి**



**ఒంటిమిట్ట మార్చి26 ప్రభాతవార్త:** దేశం కోసం ప్రాణాలు ఆర్పించిన వీర జవాన్ ను మనం ఎప్పుడు గుర్తుంచుకోవాలనిజెడ్ పి చైర్మన్ ఆకేపాటి ఆమర్ నాద్రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని రాచపల్లిలో ఆమర వీర జవాన్ యుగంధర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమర్నాద్రెడ్డి మాట్లాడుతూ మన జిల్లాలో మొదటి సారిగా వీర జవాన్ విగ్రహం ఆవిష్కరించారన్నారు. యుగంధర్ విగ్రహ ఆవిష్కరణ వారి తల్లి దండ్రుల పెళ్ళి రోజు యుగంధర్ పుట్టినరోజు కావడం సంతోషం మాన్నరు. కార్యక్రమంలో ఆర్మీ కమాండర్ ఖల్నాల్ సతాస్కుమార్,రాష్ట డైరక్టర్లు ఆకేపాటి వేణుగోపాల్రెడ్డి, ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, ఆర్మీ ఆదికారులు, సైనిక బోర్డు ఆదికారులు, ఎన్సిసి ఆదికారులు పాల్గొన్నారు.

## పేదల శ్రేయస్సే ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి లక్ష్యం

### సీఎం రిలీఫ్ ఫండ్ కింద నలుగురికి రూ. 18.28లక్షలు పంపిణీ

**ఉప ముఖ్యమంత్రి అంజాద్బాష**





అనునిత్యం పేద బడుగు బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా అన్నారు. ఆదివారం స్థానిక ఉపముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష నివాస కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద నలుగురు లబ్దిదారులకు రూ.18 లక్షల, 28 వేలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ భాష మాట్లాడుతూ... ఈ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఆరోగ్యశ్రీని తన తండ్రిగారైన దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని దేశంలోనే మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో ప్రవేశపెట్టి లక్షలాది మందికి ప్రాణదాతగా మారడం జరిగిందని అన్నారు. దేశానికే ఆయన ఆదర్శంగా నిలవడం జరిగిందని తెలిపారు. మన రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం అమలు అయిన తర్వాత అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు అయితే నేమి, మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ కూడా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని దేశంలోని వివిధ రాష్ట్రాలలో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేయడం జరిగిందని చెప్పారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఆయుష్మాన్ భవ పథకాన్ని ప్రవేశపెట్టి దేశ వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకాన్ని ఇంకా మెరుగులు దిద్దుతూ, గత ప్రభుత్వాలు నీరు గారిస్తే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ.1000లు దాటితే అన్ని రోగాలను ఆరోగ్యశ్రీ పథకంలోకి తీసుకొనిరావడం జరిగిందని అన్నారు. మొన్నటికి మొన్న 2350 వ్యాధులకు సంబంధించి ఆరోగ్యశ్రీ పథకంలో ఉంటే మరో 1000 రకాల వ్యాధులను కలిపి, నవంబర్ 1 వ తేదీ నుండి సుమారుగా 3000 పైచిలుకుగా వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేనని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా.. ఆపరేషన్ చేయించుకున్న రోగి.. తాను కొలుకున్నంత వరకు రెస్టులో ఉన్న సమయంలో.. డాక్టరు సలహా మేరకు చికిత్సను బట్టి ప్రతి నెలా.. ఆరోగ్యశ్రీ ఆసరా సాయాన్ని కూడా అందించడం దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రస్తుతం మన రాష్ట్రంలో అమలవ్వడం గొప్ప విషయం అన్నారు. ప్రతి ఆసుపత్రికి కూడా గడిచిన నెలలో ఆరోగ్య శ్రీ పథకం కింద ఎన్ని చికిత్సలు, ఆపరేషన్లు చేశారో షరా మామూలుగానే ఆస్పత్రులకు గ్రీన్ ఛానల్ పెట్టి మొదటి ప్రాధాన్యతగా బిల్లులు చెల్లించడం జరుగుతోందని, అది జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో మెరుగైన వైద్యం అందిస్తూ, ఆరోగ్యశ్రీ పథకంలో కవర్ కానీ రోగాలకు, అలాంటి వైద్య చికిత్సలకు కూడా సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతోందని అన్నారు. అందులో భాగంగానే ఆదివారం నలుగురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద రూ.18 లక్షల, 28 వేలు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. గతంలో ఎన్నడు లేని విధంగా మొన్నటికి మొన్న 12 సంవత్సరాల బాలిక చాలా పేదరాలని వారి ఊహలకు కూడా అందని పరిస్థితి అని ఆ అమ్మాయి కి లివర్ ట్రాన్స్ఫ్లర్ట్ రేషన్ ఆపరేషన్ కు సంబంధించి రూ.28 లక్షల ఖర్చు అవుతుందని, పూర్తిగా చికిత్సకు సీఎం రిలీఫ ఫండ్ క్రింద ఆర్థిక సహాయమందించి, ఆసుపత్రిలో మంచి మెరుగైన వైద్యం అందించడం జరిగిందని అలాగే అమ్మాయి పరిస్థితి వైద్యంతో ఎంతో మెరుగుపడిందని ఆసుపత్రి యాజమాన్యాలు తమకు సమాచారం తెలుపడం జరిగిందని చెప్పారు. గతంలో క్యాన్సర్ వ్యాధి చికిత్స కు రూ. 2 లక్షలకు పరిమితి ఉండేదని ప్రస్తుతం హద్దు లేకుండా ఉచితంగా చికిత్స పూర్తి అయ్యేంతవరకు ఉందని అన్నారు. ప్రజలు ఇవన్నీ గమనించి మన మనసున్న ముఖ్యమంత్రిని ఆశీర్వదించాలన్నారు. తొలుత కడప నగరానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.18 లక్షల, 28 వేల చెక్కులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ భాష చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితోపాటు నగర వైకాపా అధ్యక్షులు నారపు రెడ్డి సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఐ తోట కృష్ణ ఇతర వైకాపా నాయకులు, నాయకురాళ్ళు, తదితరులు పాల్గొన్నారు.

## ఆగని అక్రమ డీజిల్ దందా





**- భద్రతా ప్రమాణాలకు తిలోదకాలు**

**- భద్రతా లోపంతో పొంచి ఉన్న ప్రమాదాలు**

**- చూసీ చూడనట్లు యంత్రాంగం**

**ఓబులవారిపల్లె, మార్చి 26, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట స్టాక్పాయింట్ ఆవరణంలో నిలిచి ఉన్న ప్రైవేట్ లారీలకు యంత్రాలకు ఓ ప్రైవేట్ డీజిల్ ట్యాంకర్ యథేచ్ఛగా ట్యాంక్ పంప్ ద్వారా భద్రతా ప్రమాణాలకు తిలోదకాలు ఇస్తూ డీజిల్ లీలలు ప్రదర్శిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఆగని అక్రమ డీజిల్ దందా భద్రతా లోపంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాదాలు జరిగితే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందనే ఆరోపణలు లేకపోలేదు. అక్రమంగా డీజిల్ సరఫరా చేస్తుండడంతో ఎటువంటి భద్రతా ప్రమాణాలు పాటించనందున ప్రమాదాలు జరిగితే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. బహిరంగంగా రెడ్డిపల్లె కట్ట వద్ద ఉన్న ఓ డీజిల్ బంక్ ద్వారా కొందరు యజమానులు కర్ణాటక, తమిళనాడు నుంచి అతి తక్కువ ధరలతో డీజిల్ తెప్పించి రెడ్డిపల్లె పెట్రోలు బంకులో ఉంచుకొని అక్కడి నుంచి చిన్న మినీ ట్యాంకర్ ద్వారా మంగంపేటలో ఉన్న ప్రైవేటు లారీలకు డీజిల్ సరఫరా చేస్తుండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని విమర్శలున్నాయి. ఇండస్ట్రియల్ ఏరియా మంగంపేట, బొమ్మవరం క్రాస్ రోడ్డు ప్రాంతాల్లో డీజిల్ అక్రమ రవాణా చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమంగా డీజిల్ విక్రయిస్తున్నారు. అంతేకాకుండా ఏపీఎండీసీ మైన్ లీజుకు 500 మీటర్ల డేంజర్ జోన్ ప్రకటించి ఉండడంతో ఆ డేంజర్ జోన్ పరిసర ప్రాంతాల్లో విరివిగా ఆ డీజిల్ ట్యాంకర్ నెంబరు ఏపీ39 యూఈ5988 ద్వారా భద్రతా ప్రమాణాలు పాటించకుండా ప్రైవేటు వాహనాలకు డీజిల్ సరఫరా చేస్తోందని ఏదైనా ప్రమాద వశాత్తు అగ్ని ప్రమాదాలు జరిగితే తీవ్ర ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని పలువురు మేధావులు విమర్శిస్తున్నారు. ఎటువంటి ప్రమాణాలు పాటించకుండా యథేచ్ఛగా డీజిల్ వ్యాపార విక్రయాలు సాగిస్తున్నారంటే అధికారులు చూసీ చూడనట్లు ఉండడం వెనక పలు అనుమానాలకు తావిస్తోందని గుసగుసలు వినిపి స్తున్నాయి. అధికారులు నియమనిబంధనలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే వీటిని వెరసి నిబంధనలకు తిలోకదాలు ఇచ్చి ఎటువంటి ఫైర్ సేఫ్టీ లేకుండా ఎక్స్ప్లోజీ అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా డీజిల్ వాహనాలు పార్కింగ్ చేసే వాహనాలకు డీజిల్ సరఫరా చేస్తున్నారు. వాహనం వద్ద భద్రతకు సంబంధించిన అన్ని సేఫ్టీ సామగ్రి కూడా ఉండి డీజిల్ ట్యాంక్ టవర్ ద్వారా అన్ని విధాలా అధికారుల నియమ నిబంధనల ప్రకారం వ్యాపారాలు సాగించాలని ఇవి నిబంధనలకు వరుద్ధంగా వ్యాపారాలు చేస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. ఎక్కడైనా అత్యవసర సమయాల్లో ప్రమాదవశాత్తు పేలుడు జరిగి నప్పుడు తీవ్రంగా డీజిల్ ట్యాంక్ పేలి ప్రాణ నష్టం జరిగే అవకాశం పొంచి ఉందని చెప్పవచ్చు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సి న అవసరం ఉంది. ఇదే వాహనం 50 కి.మీ మేర డేంజర్ జోన్ పరిధిలో క్రయవిక్రయ వ్యాపారాలు సాగిస్తోంది. వీటిని పర్య వేక్షించాల్సి న అధికారులు పర్యవేక్షణ లోపం ఉందని తెలుస్తోంది. రాష్ట్ర జిల్లాల వ్యాప్తంగా ఐఓసీ, హెచ్పీసీ, బీపీసీ, నయారా, రిలయన్స్, ప్రైవేటు కంపెనీల పెట్రోలు బంకు పంపులలో ఇటీవల సంబంధిత అధికారులు తనిఖీలు జరిపిన విషయం విధితమే. అటువంటి సమయంలో ఈ వాహనం కనిపించక పోవడం ఆశ్చర్యానికి గురవుతున్నాయి. పేలుడు పదార్థాలకు ఏపీఎండీసీ మైనింగ్ లకు సంబంధించి 200 మీటర్ల దూరంలో డీజిల్ బంక్లు ఉండాలనే నియమ నిబంధనలు ఈ యంత్రాలకు ఎటువంటి అనుమతులు లేవని చెప్పవచ్చు. ఏపీఎండీసీ అధికారులు డీజిల్ యజమానులకు ఇలా బహిరంగంగా డీజిల్ వాహనాలకు పట్టరాదని హెచ్చరించినా ఏపీఎండీసీ అధికారులపై ఓ యజమాని జులుం ప్రదర్శించినట్లు తెలుస్తోంది. అందువల్ల సంబంధిత అధికారులు చొరవ చూపి ఇలాంటి అక్రమ డీజిల్ సరఫరా చేసే వారిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వెరసి ఇలాంటి వారి స్వలాభాల కోసం వ్యాపారాలావాదేవీల్లో పెట్రేగిపోతున్నారు. భద్రతా ప్రమాణాలు గాలికి వదిలి యథేచ్ఛగా బహిరంగ ప్రదేశాల్లో డీజిల్ నింపడం ఎటువంటి సేఫ్టీ ప్రాంతాల్లో ఉంచడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, ప్రజలు కోరుతున్నారు.

## రాజంపేట మార్కెట్లో ఏళ్లతరబడి దందా

- గుట్టుచప్పుడు కాకుండా దందా అక్రమ వసూళ్లు
- మున్సిపల్ చైర్మన్ 'పోలా'కు సమాచారం
- వేలంతో మున్సిపాలిటికి రూ. 13 లక్షల ఆదాయం



**రాజంపేట అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త**



రాజంపేట మార్కెట్లో రూములు ఉన్నాయి. వాటిల్లో వ్యాపారులు వ్యాపారం చేసుకొంటున్నారు. కాని మున్సిపల్ అధికారులు పట్టించుకోలేదు. గుట్టుచప్పుడు కాకుండా కొందరు అధికారులు మామూళ్లు ఏర్పాటు చేసుకొన్నారు. ఓ వ్యక్తి అనధికారికంగా వసూళ్లు చేసేవాడు. అందులో మున్సిపల్ సిబ్బందికి వాటాలు ఉన్నాయి. గత పదేళ్లుగా ఈ దందా కొనసాగింది. అయితే మార్కెట్ను ఇటీవల మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, పాలకవర్గ సభ్యులు పరిశీలించారు. దినసరి మార్కెట్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులరెడ్డి పరిశీలించారు. మార్కెట్లో ఎన్ని గదులు ఉన్నాయి? ఎంత ఆదాయం వస్తుందని ఆరా తీశారు. దీంతో అసలు విషయం బయట పడింది. ప్రైవేటు దందా వెలుగు చూసింది. చిన్న గదులను ఎప్పుడో ఏర్పాటు చేశారు. వాటిపై రేకుల కప్పు వేశారు. కొన్నింటికి వేయలేదు. ఈ విధంగా సుమారు 45 దాకా గదులు ఉన్నాయి. అధికారులు వాటిని మాత్రం ఎప్పుడు మార్చి నెలలో వేలానికి పెట్టేవారు కాదు. ఈ విషయం తెలిసి ఎందుకిలా జరుగుతుందని ప్రశ్నించారు. గతంలో ఎప్పుడు పెట్టలేదని సమాధానం ఇచ్చారు. దీంతో మున్సిపల్ చైర్మన్ ఆశ్చర్యపోయారు. వెంటనే అన్ని గదులను వేలం వేయాలని ఆదేశించారు. ఇంతలో రాజకీయ ఒత్తిడులు మొదలయ్యాయి. ఎన్నో ఏళ్లుగా వాటిల్లో వ్యాపారం చేసుకొంటున్నామని, ఇప్పుడు వేలం ఏమిటని కొందరు వైకాపా నేతలే ప్రశ్నించారు. ఓ సర్పంచ్ ఎన్నికలు రావా? మాతో పనిపడదా అంటూ అని పరోక్షంగా బెదిరించడం కూడా గమనార్హం. ఎవరు ఏమి చెప్పినా ఆదాయం లేకుండా మున్సిపాలిటి ఎలా ముందుకు వెళుతుందని పాలకవర్గం స్పష్టం చేసింది. వెంటనే వ్యాపారులకు ఇబ్బంది లేకుండా నెలకు ఒక్కో గదికి కేవలం 1500 దరావత్తు నిర్ణయించారు. ఒకదశలో ఇదే సొమ్ము చెల్లించినా ప్రస్తుతం వ్యాపారం చేసుకొంటున్న ఎవరి గదుల్లో వారు ఉండవచ్చునని కూడ సూచించారు. అయితే దిగిరాలేదు. దీంతో వేలం తప్పనిసరి అయ్యింది. ఫలితంగా మొన్నటివరకు ఉచితంగా ప్రైవేటు వ్యక్తులకు కప్పం చెల్లించే వ్యాపారులే పోటీలు పడి వేలం పాట పాడారు. 1500 రూపాయల రూము అత్యధికంగా 7 వేల రూపాయల వరకు కూడా పలికింది. ఈ వేలంలో కూడ కొందరు సిండికేట్ అయ్యారు. ఒక సామాజిక వర్గానికి వ్యతిరేకంగా పోటీ కూడా పెట్టారు. ఏది ఏమైనా మున్సిపాలిటికి నెలకు 1.08 లక్షల ఆదాయం వచ్చింది. యేడాదికి 13.01 లక్షల ఆదాయం లభించినట్లు మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి 'వార్త'కు తెలిపారు. ముఖ్యమంత్రి మార్కెట్ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తే మోడల్ మార్కెట్గా అభివృద్ధి చేయడమే తమ ముందున్న లక్ష్యమని పేర్కొన్నారు.

## కడపకు నారా చంద్రబాబు రాక



**కడప మార్చి 26, ప్రభాతవార్త** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఈనెల 31న కడప రానున్నారు. పార్టీ సంస్థాగత సమావేశాల్లో భాగంగా 31న జోన్-5 పరిధిలోని జిల్లాలకు చెందిన ముఖ్య నాయకులతో ఆయన కడపలో సమావేశమవుతారు. ఈనెల 29న హైదరాబాద్లోలో టీడీపీ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించనున్నారు. మరుసటి రోజు విశ్రాంతి తీసుకుని, నేరుగా కడపకు రానున్నట్లు తెలిసింది.

**శిథిలావస్థలో గ్రంథాలయం** IIలో

**భాజపాకు రోజులు దగ్గర పడ్డాయి** IIలో

## స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో

# రూ. 371 కోట్లు దోచుకున్నారు

### కడప జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు సురేష్బాబు



**కడప మార్చి 26, ప్రభాతవార్త** స్కాంలు చేసి ప్రజల సొమ్ము దోచేయడంలో చంద్రబాబు నెంబర్ 1 అని కడప జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కొట్టమద్ది సురేష్ బాబు విమర్శించారు. ఆదివారం కడప జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలను మోసం చేసి ఓట్లు.. పథకాల పేరుతో డబ్బులు దోచుకోవడంలో చంద్రబాబు దిట్ట అని మండిపడ్డారు. అందుకు ఉదాహరణే టీడీపీ హయాంలో యువతకు ఉపాధి శిక్షణ పేరుతో జరిగిన స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ అన్నారు. సీమెన్స్ కంపెనీ పేరుతో చంద్రబాబు అండ్ కో రూ.371 కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న యువతకు నైపుణ్యాల వృద్ధిపై శిక్షణ ఇస్తామని నిరుద్యోగులను మోసం చేసిన చరిత్ర చంద్రబాబుది అని మండిపడ్డారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ కోసమని రూ.3,700 కోట్ల ప్రాజెక్టును చంద్రబాబు తన షెల్ కంపెనీల ద్వారా ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం 90 శాతం ఖర్చు సీమెన్స్ కంపెనీ, మిగిలిన 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయాల్సి ఉందని.. విడతల వారీగా విడుదల చేయాల్సిన ఈ మొత్తాన్ని చంద్రబాబు తన బినామీల కోసం రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.371 కోట్లను ఒకేసారి విడుదల చేశారని అన్నారు.

సీమెన్స్ కంపెనీ ఉపాధి శిక్షణ కోసం ఒప్పందం చేసుకున్న తన షెల్ కంపెనీల ద్వారా ఈ డబ్బును చంద్రబాబు తన ఖాతాలో జమ చేసుకున్నారని విమర్శించారు. ఉపాధి శిక్షణ ఇవ్వాల్సిన యువత బతుకులను చంద్రబాబు తన బినామీల కోసం బుగ్గి చేశారని సురేష్ బాబు మండిపడ్డారు. నైపుణ్యాల శిక్షణ కోసం రూపాయి కూడా ఖర్చు చేయకుండా మొత్తం నిధులని చంద్రబాబు ప్రభుత్వ ఖజానా నుంచే ఖర్చు చేశారన్నారు. ఈ కుంభకోణంపై స్పందించిన సీమెన్స్ సంస్థ తామెలాంటి ఒప్పందం చేసుకోలేదని తేల్చి చెప్పిందని పేర్కొన్నారు. ఇదంతా చూస్తుంటే స్కాంలు చేసి ప్రజల సొమ్ము దోచేయడంలో నెంబర్ 1 చంద్రబాబు అని చిన్న పిల్లాడికి కూడా అర్థమవుతుందని ఎద్దేవా చేశారు.

**స్కాంలు చేసిన డబ్బుతో ఎమ్మెల్యేలతో క్రాస్ ఓటింగ్**

స్కాములు చేయడంలో స్కిల్స్ చూపిస్తున్న చంద్రబాబు చేసిన మరో భాగోతం కూడా ఉందిని సురేష్ బాబు అన్నారు. రాజధాని ప్రాంతమని చెప్పి, అమరావతిలోని వెలగపూడిలో తాత్కాలిక సచివాలయ భవనాన్ని నిర్మించిన చంద్రబాబు మరో భారీ స్కాముకు తెరతీశారని ఆరోపించారు. సచివాలయం నిర్మించిన బిల్లులు విడుదల చేయడం కోసం కోట్ల రూపాయల లంచం తీసుకున్నారని మండిపడ్డారు. ప్రముఖ నిర్మాణ సంస్థలైన ఎల్ అండ్ టీ షాపూర్జీ పల్లోంజి కంపెనీలకు బిల్లులు ఆపేసి, వాటి విడుదల కోసం భారీగా ముడుపులు తీసుకున్నారని విమర్శించారు. 2019 ఎన్నికల కోసం ఈ ముడుపుల కింద రూ.145 కోట్ల లంచాన్ని చంద్రబాబు తన వ్యక్తిగత కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్ చౌదరి ఖాతాలో వేయించుకున్నారని ఆరోపించారు. కేంద్ర ఐటీ శాఖ, దర్యాప్తు సంస్థలు విచారణలో చంద్రబాబు టీడీపీ పాలనలో చేసినా ఈ మోసాలు, దోపిడీ బయటపడ్డాయన్నారు. విచారణ సంస్థల దూకుడు చూస్తుంటే అతి త్వరలో బాబు అండ్ కో జైలు ఊచలు లెక్కపెట్టేరోజులు తప్పకుండా వస్తాయన్నారు. ఇలా స్కామ్ ల ద్వారా దోచుకున్న డబ్బుతో చంద్రబాబు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్యేలను క్రాస్ ఓటింగ్ చేయించారని మండిపడ్డారు. ప్రజాధనాన్ని పథకాల పేరుతో దోచుకోవడమే కాకుండా అదే అవినీతి సొమ్ము ఎర వేస్తూ ఎమ్మెల్యేలను క్రాస్ ఓటింగ్ చేసేలా ప్రేరేపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దోచుకున్న డబ్బుతో దేన్నైనా కొనచ్చు అనే గర్వం.. తన బినామీలకు రాష్ట్రాన్ని దోచి పెట్టాలనే ఆలోచనతో చంద్రబాబు అధికారం కోసం అర్రులు చాస్తున్నారని విమర్శించారు. పేదల సొమ్ము పెత్తందారులకు దోచిపెట్టడమే చంద్రబాబు విజన్ అని సురేష్ బాబు మండిపడ్డారు. అధికారం కోసం రాష్ట్రాన్ని.. వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న చంద్రబాబును రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ క్షమించరని.. 2024 ఎన్నికల్లో చంద్రబాబు అండ్ కో దోపిడీలు పన్నాగాలకు వ్యతిరేకంగా ఓటేయడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

## బిసి జనగణనతోనే సామాజిక అసమానతలు తొలగింపు

### సదస్సులో ప్రొఫెసర్ ఖాసీం



తరతరాలుగా ఈ దేశ లోని ఆధిపత్య వ్యవస్థల కింద నలిగిపోయిన బీసీ కులాలు మేల్కొని కులగనణ కోసం ఉద్యమిస్తే అసమానతలు తొలగిపోతాయని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం పేర్కొన్నారు ఆదివారం కడప జిల్లా ప్రొద్దుటూరులో బీసీ సమైక్య ఆధ్వర్యంలో స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో బీసీ జనగణన పై రాష్ట్రస్థాయి అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సుకు బిసి సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ సోమా లక్ష్మీ నరసయ్య అధ్యక్షత వహించారు ఈ సదస్సులో కాశీం మాట్లాడుతూ బీసీలు మహాత్మ జ్యోతిరావు పూలే చూపిన మార్గంలో ఉద్యమాన్ని నిర్మాణం చేయాలన్నారు రాజ్యాంగ హక్కులనే హస్తంగా చేసుకొని బీసీలు రాజ్యాధికార లక్ష్యం కోసం పోరాడాలన్నారు. భారత పార్లమెంటును ఇప్పటివరకు పరిపాలించిన వారిలో రెండు శాతం జనాభా ఉన్నవారు 12 మంది ప్రధానులుగా పని చేశారన్నారు దీన్నిబట్టి ఈ దేశ పరిపాలన వ్యవస్థ ఏ అగ్రకులాల ఆధిపత్యం చేతుల్లో ఉందో స్పష్టం అవుతున్నదన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న రెండు పార్టీలు అగ్రకులాల పార్టీలు కావడం చేత బీసీల జన గణన విషయంలో వారు కులగననపై చిత్తశుద్ధిలేని ప్రకటనలు చేస్తున్నారన్నారు సామాజిక కార్యకర్త డాక్టర్ మల్లెల భాస్కర్ మాట్లాడుతూ సామాజికంగా వెనుకబడిన వర్గాల వారికి వ్యవస్థలో సమాన భాగస్వామ్యాన్ని కల్పించడమే రిజర్వేషన్ల లక్ష్యం అన్నారు జాతీయ బీసీ జేఏసీ అధ్యక్షులు వలిగట్ల రెడ్డప్ప మాట్లాడుతూ బీసీలు రాజకీయాల్లో దూరంగా ఉన్నంతకాలం రాజ్యాధికార లక్ష్యానికి చేరువ కాలేరన్నారు సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో రెండు కులాల చేతుల్లో రాజ్యాధికారం దీన్ని మార్చాలంటే బీసీ జనగణన ఉద్యమం తోనే మార్పు ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బీసీ సమాఖ్య సహఅధ్యక్షుడు సందు శివ నారాయణ కార్యనిర్వాహక అధ్యక్షుడు గొడుగు గుర్రప్ప ప్రధాన కార్యదర్శి బీవీ రాజు కోశాధికారి కృష్ణయ్య యాదవ్ కాలే దేవానంద్ మండపం అధ్యక్షుడు అవ్వారు తాండవ కృష్ణ రాష్ట్ర బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు నూకాలమ్మ నరసింహారావు గురుమూర్తి యాదవ్ పాల్గొన్నారు

## క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉన్నత లక్ష్యం

బద్వేలు అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త :



క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినపుడే లక్ష్యాన్ని చేరుకోగలరని సర స్వతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ కాకా సుబ్రమణ్యం యాదవ్ అన్నారు. ఆదివారం స్థానిక సర స్వతీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సీని యర్ భౌతిక శాస్త్ర అధ్యాపకులు సుబ్బారెడ్డి, తెలుగు పండితులు వెంకట సుబ్బా రెడ్డి హాజరై వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివినపుడే మంచి ఫలి తాలు సాధించగలరన్నారు. 10వ తరగతి పరీక్ష సమయంలో ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణం చదవాలని, అప్పుడే వ్రాసే పరీక్ష లలో ఏకాగ్రతతో పరీక్ష వ్రాయవచ్చన్నారు. అనంతరం విద్యార్థులకు పలు రకాల సూచనలు, సలహాలు ఇచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివినపుడే మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. కార్యక్రమం లో పాఠశాల గౌరవ సలహాదారులు రామమోహన్ రెడ్డి ఉపాధ్యాయులు హజ రత్, మల్లికార్జున, కరీం బాష, రంగనాయకులు, రమేష్, రంగాచార్యులు, సునీ త, మౌనిక, దేవి, సుజాత, కరిష్మ, లత పాల్గొన్నారు.

## సాయి చైతన్య పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సభ

బద్వేలు అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త :



విద్యార్థులు ఇష్టంతో చదివినపుడే అను కున్న లక్ష్యాలు నేర్చుకోగలరని ఎస్‌బి విఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ వెంకట సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం పంగా నరసింహారెడ్డి విద్యా సంస్థలైన సాయి చైతన్య పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సభ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ సౌజన్యలక్ష్మీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎస్‌బివిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ 10వ తరగతి పాఠశాల విద్యలో చివరి దశ అని, ఉన్నత విద్యా భ్యాసానికి తొలి మెట్టు అన్నారు. పబ్లిక్ పరీక్షలకు నిర్మాణాత్మక సూచనలు ఇచ్చారు. విశిష్ట అతిధి విచ్చేసిన గౌతమ్ కళాశాల ప్రిన్సిపాల్ రవి కుమార్ మాట్లా డుతూ కష్టపడి ఇష్టంతో చదివినపుడే 10వ తరగతి మంచి ఫలి తాలు సాధించి గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చిన వారవు తారని అన్నారు. ప్రిన్సిపాల్ సౌజన్య లక్ష్మీ మాట్లాడుతూ ఉపాధ్యాయ బృంధం ఉత్తమ విలువల తో కూడిన సమగ్ర విద్యను అందిస్తూ, తద్వారా ఉత్తమ విద్యా ర్థులను సామా జానికి అందించేలా కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయ బృంధం బి.ఈశ్వర్ రెడ్డి, వి.వి.చలపతి, యం.కొండారెడ్డి, రమేష్, ఆర్.వి.కృష్ణ, రాజేశ్వరి గౌతమ్ కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సమాజసేవలో యువత భాగస్వామ్యం కావాలి

మైదుకూరు మార్చి 26, ప్రభాతవార్త



మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వ ర్యంలో వారం రోజులపాటు జరిగే ప్రత్యే క శిబిరంలో భాగంగా రెండవ రోజు ఆదివారం కళాశాల దత్తత తీసుకున్న గ్రామమైన ఎన్టీఆర్ కాలనీ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 అధికారి డాక్టర్ యల్. రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలంటే విద్యార్థులు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. కార్యక్రమంలో రసాయన శాస్త్ర అధ్యాపకులు డా. రామకృష్ణ మాట్లా డుతూ మదర్ తెరిసాను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవలో భాగ స్వామ్యం కావాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయటం వలన సమాజం అభివృద్ధి చెందుతుంది అన్నారు. కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్ 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించొద్దని దీక్షలు

ప్రొద్దుటూరు మార్చి 26, ప్రభాతవార్త



ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించవద్దని అంటూ సిపిఐ ఆధ్వర్యం లో ఈనెల 27 28 తేదీలలో కలెక్టరేట్ ఎదుట జరిగే దీక్షలను జయప్రదం చే యాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామయ్య పిలుపునిచ్చారు ఆదివారం స్థానిక ప్రైవేటు విద్యాసంస్థలు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు ఎత్తు కుదుస్తుంటే రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం కృష్ణ రాయలసీమ ప్రాంతాలకు జల వనరుల సమస్య ఏర్పడుతుందని కేంద్రంపై పోరాడాలన్న స్పృహ కూడా లేదని ఫలితంగా రాయలసీమ జిల్లాల వ్యవసాయ రంగం నీటి కొరతతో తీవ్ర నష్టం కలుగుతుందన్న ఆలోచన కూడా చేయ కుండా బీజేపీకి వంత పాడటం బాధా కరమన్నారు. తక్షణం పోలవరం ప్రాజెక్టుకు తొలుత కేటాయించిన నిధులు ప్రకారం విడుదల చేయాలని తెలిపారు జిల్లాలోని రైతాంగం పెద్ద సంఖ్యలో హాజరు కావా లని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పి సుబ్బ రాయుడు సహాయ కార్యదర్శి షరీఫ్ సమితి సభ్యులు ఏసోబు చంద్రశేఖర్ శ్రీను ప్రతాప్ నారాయణమూర్తి పాల్గొన్నారు.

## 47వ డివిజన్‌లో ఇదేం కర్మ కార్యక్రమం

కడప వైద్యవిభాగం, మార్చి 26, ప్రభాతవార్త:



కడప నగరంలోని 47వ డివిజన్‌లో ఆదివారం తెదేపా నాయకులు ఇదేం కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కడప నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, 47వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండ్రెడ్డి జనార్ధన్‌రెడ్డిలతో పాటు తెదేపా నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సానపురెడ్డి, రవిశంకర్‌రెడ్డి, రామాంజ నేయరెడ్డి, లాయర్ శివ శంకర్‌రెడ్డి, వెంకటేష్ యాదవ్, సుబ్బయ్య, శ్రీని వాసు లు, రాఘవ, శ్రీనివాసులు, మల్లికార్జున, అంజి, సునీత, రామరాజుపల్లె సుధా కర్‌యాదవ్, బి.వెంకటేష్, జయశంకర్, మృత్యుంజయకుంట శివ, యాదవ్, రమేష్‌బాబు, వరద కళావతి, దస్తగిరి, జిలానీ బాషా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రతిష్టను దిగజార్చడం తగదు

ప్రొద్దుటూరు మార్చి 26, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజక వర్గంలో బలమైన నాయకుడుగా ఉం టున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేసి ఆయన ప్రతిష్టను దిగజార్చడం ప్రవీణ్ రెడ్డికి తగదని వైసిపి కౌన్సిలర్లు మండిపడ్డారు ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్పర్సన్ ఛాంబర్ లో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియో జకవర్గ టిడిపి టికెట్ కోసం ఎమ్మెల్సీ ఎన్నికలలో క్రాస్ ఓటింగ్ ఎమ్మెల్యే రాచ మల్లు వేయించాడన్న ప్రవీణ్ రెడ్డి వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు ఎమ్మెల్యే రాచమల్లుకు టిడిపి టికెట్ ఆశించే కర్మ పట్టలేదన్నారు పట్టణంలో బయో డీజిల్ విక్రయాలలో ఎమ్మెల్యే రాచమల్లు కుటుంబ సభ్యుల పాత్రను నిరూపించగలవా అని నిలదీశారు. పట్టణంలో పలురకాలుగా పిటి షన్లు పెట్టి అక్రమంగా డబ్బును దండుకునే ప్రవీణ్‌కు ఎమ్మెల్యేపై ఆలోపణలు చేసే అర్హత లేదన్నారు. చౌకబారు ఆరోపణలు చేయడం మానుకొని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి పోరాటానికి సిద్ధం కావాలని ఆయన ప్రవీణ్ కు సవాల్ విసిరారు. సమావేశంలో కౌన్సిలర్ గరిసపాటి లక్ష్మీదేవి 11వ వార్డు వైసిపి ఇన్చార్జి కసిరెడ్డి మహేశ్వర్ రెడ్డి వైసిపి యువ నాయకులు ద్వార్శల గురునాథరెడ్డి లు పాల్గొన్నారు.

## పీక్ పర్వతం అధిరోహిస్తూ వీరమరణం పొందిన యుగంధర్

– భావితరాలకు స్ఫూర్తి దాయకం ఆయన విగ్రహ ప్రతిష్ట

కడప, మార్చి 26, ప్రభాతవార్త:

కడప జిల్లా, ఒంటిమిట్ట మండలం రాచపల్లె గ్రామస్థుడైన కొండూరు సరో జమ్మ, కొండూరు జయరామరాజు గార్ల జ్యేష్ట పుత్రుడు లాన్స్ నాయక్ కొండూరు యుగంధర్ నెం.15773456ఏ47 ఏడీ రెజిమెంట్ ఇండియన్ ఆర్మీ 2003లో కైలాస పర్వతం అధిరోహించి భారత రాష్ట్రపతి స్వర్గీయ ఏపీజే అబ్దుల్ కలాం చేతల మీదుగా సాహస అవార్డు అందుకున్న ఆయన మరలా 2005లో చేకుంబ (పీక్ ) పర్వతం 7138 మీటర్లు ఎత్తు అధిరోహిస్తూ ఉన్న క్రమంలో కొండ చరియలు విరిగిపడి వీర మరణం పొందారు. ఆయన విగ్రహం ఆదివారం ఉదయం ప్రతిష్ట కార్యక్రమంలో కడప జిల్లా మాజీ సైనిక సహకార గృహ నిర్మాణ సంఘం కార్యవర్గ సభ్యులు మాజీ సైనికులు అధికారులు పాల్గొని ఘనంగా నివా ళులు అర్పించారు. కార్యక్రమంలో ఓబులేసు, కృష్ణయ్య, శేఖర్, శ్రీనివాసులు రెడ్డి, చంద్రాయుడు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకే ఇసుక రీచ్‌ను నడపాలి

– జనసేన నాయకుడు అతికారి దినేష్

సిద్దవటం, మార్చి 26, ప్రభాతవార్త:



మండలంలోని జంగాలపల్లె గ్రామం లోని ఇసుక రీచ్‌ను నిర్వాహకులు నిబం ధనల మేరకు నడపాలని జనసేన నాయ కుడు అతికారి దినేష్ స్పష్టం చేశారు. మండలంలోని జంగాలపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని ఆదివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంగాలపల్లిలోని ఇసుక రీచ్‌ను నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే ప్రజల వైపు నుంచి జనసేన ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఇసుక రీచ్ వల్ల జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు పోయిన బాధితురాలికి ఆర్థిక సహాయం వచ్చేలా కృషి చేయాలన్నారు. జంగాలపల్లి రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటుగా సిద్దవటంలో ఇరువర్గాల మధ్య చోటు చేసుకున్న ఘర్షణలో గాయపడ్డ సలీం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పట్టుబడిన వాహనాల బహిరంగ వేలం

కడప క్రైం, మార్చి 26, ప్రభాతవార్త:

కడప 2వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో యజమాని ఎవరో తెలియని వాహనాలు పట్టుబడి సీజ్ అయిన, ప్రభుత్వానికి జప్తు కాబడిన వాహనాలకు కడప మండల ఎగ్జిక్యూటీవ్ మెజిస్ట్రేట్ వారి ఉత్తర్వుల మేరకు ఈనెల 29వ తేదీ కడప రెండో పట్టణ పోలీసు స్టేషన్ వద్ద మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ నిర్ధా రించిన ధర నుంచి బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి కలిగిన వేలం పాటలో పాల్గొని వాహనాలు కొనుగోలు చేయవచ్చని టుటౌన్ పోలీసులు తెలిపారు. టీవీఎస్ స్టార్ సిటీ, హీరో హోండా సీడీ డీలక్స్, బజాజ్ పల్సర్, హీరోహోండా ప్యాషన్ ప్రో, బజాజ్ పల్సర్ వాహనాల వివరాల కొరకు కడప రెండో పట్టణం సీఐ 9121100513 నంబరును సంప్రదించాలని తెలిపారు.

## కడప జిల్లా శాఖ ఏపీటీఎఫ్(1938) నూతన కమిటీ ఎన్నిక

కడప వైద్యవిభాగం, మార్చి 26, ప్రభాతవార్త:



నగరంలోని ఎన్‌జీవో హోంలో ఆది వారం కడప జిల్లా శాఖ ఏపీ టీఎఫ్ (1938) నూతన కమిటీ ఎన్నిక జరిగి నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.చిరం జీవి తెలిపారు. ఇందులో భాగంగా అధ్య క్ష, ప్రధాన కార్యదర్శులుగా టి.వెంకటేశ్వర రెడ్డి, వి.వి.వీరాంజులరెడ్డి ఎన్నిక య్యారు. గౌరవాధ్యక్షులు సాంబశివారెడ్డి, అధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి, అసోసి యేట్ అధ్య క్షులు బత్తల రాజు, ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్‌రెడ్డి, ఖాసీం వలీ, నాగభూషణం, నారాయణ స్వామి, కార్యదర్శులు రమేష్‌బాబు, నారాయణ స్వామి, వి.వెంకటే శ్వరరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, విజయ్‌కుమార్, సురేష్‌కుమార్, మహిళా కార్యదర్శులుగా పి.భార్గవి, ప్రియదర్శిని, మాధవి, రాష్ట్ర కౌన్సిలర్లు అబ్దుల్లా, సాంబశివారెడ్డిలను ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## 5న చలో పార్లమెంటు జయప్రదం చేయండి

కడప వైద్యవిభాగం, మార్చి 26, ప్రభాతవార్త:



బీజేపీ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసులు రెడ్డి పిలుపునిచ్చారు. ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే పోరాట ప్రదర్శనలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కడప జిల్లాలోని కమలాపురంలో సీఐటీయూ ప్రజా సంఘాల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై చలో పార్లమెంటు వాల్ పోస్టరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోదీ నాయకత్వంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికులు రైతులు ప్రజల సమస్య లను పట్టించుకోవడం లేదన్నారు. కార్మికులను యజమానులకు బానిసలు చేసే విధంగా మోదీ ప్రభుత్వం కార్మిక చట్టాలు మార్పులు చేసిందన్నారు. ఐదు సంవ త్సరాలుగా 28572 మంది రైతుల ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. వైసీపీ ప్రతిపక్ష టీడీపీ ఎంపీల మద్దతు ఇచ్చారని తెలిఎపారు. ఈ విధానాలను వ్యతి రేకిస్తూ ఢిల్లీ ప్రదర్శనలో పాల్గొనడం తప్ప మరొకటి మార్గం లేదని వేలాదిగా తరలిరావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీదేవి, ఐసీడీఎస్ ప్రాజెక్టు నాయకులు కుష్మావతి, ఉమా దేవి, సుబ్బలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ఖాజీపేట మార్చి 26, ప్రభాతవార్త



ఖాజీపేట మండలం పత్తూరు గ్రామా నికి చెందిన కొరిగెం సుబ్బ రాయుడు అనే వ్యక్తి ఉరివేసుకొని బలవన్మణానికి పాల్పడ్డాడు వివరా ల్లోకి వెళితే ఖాజీపేట మండలం పత్తూరు గ్రామం రజక కులానికి చెందిన కొరిగెం సుబ్బరాయుడు తండ్రి తిరుపాలు పుష్పగిరి సమీపాన గల కొండ మీద ఉన్న ఓ చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సివుంది

## 28 పథకాలు పునరుద్ధరించాలి

రాజంపేట అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త



మాలలు సంఘటితంగా కొనసాగితే రాజకీయంగా, సామాజికంగా ఏదైనా సాధించగలుగుతాం. ఐక్యతతో పోరాటాల కు సిద్ధం కావాలి. ఎస్‌సిల వర్గీకరణ అనైక్యతకు దారి తీస్తుంది. సోదరుల్లా ఉన్నాం. ఇలాగే కలిసి ఉంటే బలమైన శక్తిగా ఎదుగుతాం. అందుకే ఐక్యతకు సిద్ధం కావాలని, వర్గీకరణతో నష్టం తప్ప లాభం లేదని మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యామల సుదర్శన్ అన్నారు. ఆదివారం రాజంపేటలో మాలల సింహగర్జన కార్యక్రమం జరిగింది. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా 28 పథకాలు అమలు చేసేవారని గుర్తు చేశారు. ఈ పథకాల అమలు నిలిచిపోయిందన్నారు. వెంటనే వాటిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతకుముందు స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాలమహానాడు నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర అధ్ యక్షుడు జె.సత్యనారాయణ, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిశెట్టి సుధాకర్, నాగిరెడ్డిపల్లె సర్పంచ్ సూర్యనారాయణ, జెఎసి కన్వీనర్‌లు లింగం సంజీవ్, ఆర్ముగం విశ్వనాథ్, నాగసుబ్బయ్య, కాకి చంద్ర, మల్లి, న్యాయవాది నారాయణ, జిల్లాలోని ఆయా మండలాల మాలమహానాడు నేతలు పాల్గొన్నారు.

## బిజెపిలోకి చేరిక

మైదుకూరు మార్చి 26, ప్రభాతవార్త



మైదుకూరు పట్టణం వనిపెంట రోడ్డులోని బీజేపీ కార్యాలయం నందు యు.ప్రభుకుమార్, ఓబీసీ కడప జిల్లా అధ్యక్షుడు అధ్వర్యంలో పొలి మేర చంద్రమౌళి, ఎస్.బి మహేష్, వడ్ల దేవేంద్ర మరియు డి. ఓబులేష్ దాదాపు 20 మంది యువకులు బీజేపీ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ మైదుకూరు నియోజకవర్గ ఇంచార్జి మాచునూరు సుబ్బారాయుడు, మైదు కూరు మండల అధ్యక్షులు ఆర్. రామకృష్ణ పాల్గొన్నారు. వడ్ల దేవేంద్ర, ఓబీసీ మైదుకూరు మండల అధ్యక్షులు ఓబులేసు, ఓబీసీ మైదుకూరు మండల కార్య దర్శిగా నియమిస్తున్నట్లు మాచునూరు సుబ్బారాయుడు తెలిపారు. నరేంద్ర మోడీ ఆశయాలు ఆలోచనలు నచ్చి బిజెపి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

## నేడు 3వ విడత వైఎస్ఆర్ ఆసరా పంపిణీ

జమ్మలమడుగు, మార్చి 26, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నవరత్నాలలో భాగంగా వైఎస్ఆర్ ఆసరా పథకం కింద రెండు విడతలుగా పంపిణీ చేసిన మాదిరి గానే మూడో విడత ఆర్థిక సమాయం కూడా జమ్మలమడుగు ఎమ్మెల్యే డా.మూలే సుధీర్‌రెడ్డి సోమవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయం ప్రాంగ ణం నందు పంపిణీ కార్యక్రమం పండగ వాతావరణంలో నిర్వహించడం జరుగు తుందని ఆ పార్టీ కార్యాలయ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి జమ్మల మడుగు గ్రామీణ ప్రాంతం నుంచి అర్హులైన (468 ఎస్‌హెచ్‌జీలు) మరియు జమ్మలమడుగు మున్సిపాలిటీ నందు (509 ఎస్‌హెచ్‌జీల) అందరూ పాల్గొనా లని తెలిఎపారు. కార్యక్రమానికి జడ్పీటీసీ సభ్యురాలు, మండల అధ్యక్షులు, మున్సిపల్ ఛైర్మన్, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు హాజరవుతారన్నారు.

## విరివిగా మానవతా సేవా కార్యక్రమాలు

రాయచోటి రూరల్, మార్చి 26, ప్రభాతవార్త:



సమయం, సందర్భంతో సంబంధం లేకుండా మానవతా స్వచ్ఛంద సంస్థ విరివిగా సేవా కార్యక్రమాలు చేపడుతోం దని పలువురు వక్తలు కొనియాడారు. ఆది వారం రాయచోటి పట్టణంలోని ప్రతిభా జూనియర్ కళాశాలలో మానవతా ఉపా ధ్యక్షులు ఖాదర్‌బాషా, సెక్రటరీ వెంకట రామానాయుడు, ఛైర్మన్ శివగంగిరె డ్డి, అధ్యక్షతన మానవతా స్వచ్ఛంద సంస్థ నెల వారి సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే కాకుండా సమయం, సందర్భం అనే తేడా లేకుండా ఎప్పుడూ ఎవరికి అవసర మైన సేవా కార్యక్రమాలు చేపట్టడమే మానవతా సంస్థ లక్ష్యమని కొనియాడారు. కార్యక్రమంలో మానవతా గౌరవ సలహాదారుడు వెంకటరమణ, సెంట్రల్ కమిటీ డైరెక్టర్ సహదేవరెడ్డి, జిల్లా డైరెక్టర్ ఆనంద్‌రెడ్డి, కన్వీనర్ వెంకటరామిరెడ్డి (బాబు) కోఛైర్మన్ షకీల్, మాజీ అధ్యక్షులు వెంకటేష్, మానవతా కుటుంబ సభ్యు లు శ్రీధర్‌రెడ్డి, శేషారెడ్డి, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

## భాజపాకు రోజులు దగ్గర పడ్డాయి

– గాంధీజీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు

రాయచోటి రూరల్, మార్చి 26, ప్రభాతవార్త:



భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న భారతీయ జనతా పార్టీకి రోజులు దగ్గర పడ్డాయని రానున్న ఎన్ని కల్లో ఆ పార్టీ పతనం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపించారు. రాహుల్ గాంధీపై పెట్టిన కేసులను రద్దు చేయాలని డిమాండ్‌తో ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నేత తూముకుంట అల్లాబకాష్, అన్నమయ్య జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఖాదర్ ఖాన్‌ల ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంటులో రాహుల్ గాంధీ సభ్య త్వాన్ని రద్దు చేసి అనర్హతగా ప్రకటించడాన్ని దేశంలోని ప్రజాస్వామ్య వాదులం దరూ ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవాల్సి న బాధ్యత దేశంలోని ప్రతి ఒక్కరికి ఉందన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ కార్య క్రమాలు చేపడుతా మన్నా రు. కార్యక్రమంలో ఏపీసీసీ మైనార్టీ ఉపాధ్యక్షుడు కొత్వాల్ మహ్మద్ రఫీక్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్నకృష్ణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖదీర్, సీనియర్ కాంగ్రెస్ నాయ కుడు ధర్మారెడ్డి, రామాపురం, మండల బీసీ అధ్యక్షులు రామదాసు, చిన్నమండెం, మండల అధ్య క్షుడు జాఫర్, నియోజకవర్గ మహిళా అధ్యక్షులు రమణమ్మ, లక్కిరెడ్డిపల్లె, మండ ల మహిళా అధ్యక్షులు మహబూబ్‌జాన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్య క్షుడు అలీద్‌బాషా, రామాపురం కిసాన్‌సెల్‌అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## అన్నదాన సత్రం నిర్మించాలి

కడప వైద్యవిభాగం, మార్చి 26, ప్రభాతవార్త:



వడ్డెరుల సంఘం తరుపున అన్న దాన సత్రాన్ని నిర్మించాలని జిల్లా లోని కార్య వర్గ సభ్యులందరూ పాల్గొని ఆది వారం చర్చించడం జరిగింది. ఈ కార్య క్రమానికి హాజరైన వడ్డెర సంక్షేమ సం ఘం సభ్యులు రాచయ్య, చల్లా మధుసూదన్‌రెడ్డి, కుమార్, చంద్రగిరి నారా యణ, రాయచోటి వెంకట సుబ్బయ్య, తమ్మిశెట్టి వేణుగోపాల్, సుబ్బ రాయుడు, వెంకట సుబ్బయ్య, శ్రీనివాసులు, రమణయ్యలు పాల్గొన్నారు.

## హీలీ పరికరం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం

కడప కార్పొరేషన్, మార్చి 26, ప్రభాతవార్త:



ప్రస్తుతం ఉన్న సైన్స్ ఆధ్యాత్మికతతో మిళితమై మిమ్మల్ని మీ శారీరక, భావో ద్వేగ ఆధ్యాత్మిక రుగ్మతలను దూరం చేయడానికి హీలీ అనే వైద్య పరికరం ఉప యోగపడు తుందని ప్రముఖ టెక్నాలజీ ఎక్స్‌పర్ట్ నల్లమోతు శ్రీధర్ పేర్కొన్నారు. కడప నగరంలోని బృందావనం హాలులో బృందావన్ స్పైసీ రెస్టారెంట్ చేసిన హీలీ పరికరం ఉపయోగం, నాలెడ్జ్ షేరింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హీలీ పరికరం ఉపయోగం, హీలీ అంటే ఏమిటీ? హీలీ సైన్స్ ఏమిటీ? హీలీ మన ఆరోగ్యం శ్రేయస్సుకు ఏ విధం గా సహాయపడుతుంది? ప్రతి ఇంట్లో హీలీ ఉండడం వల్ల కలిగే లాభాలు ఏమిటీ? అనే అంశాలపై వచ్చిన వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బృందావన్ రెస్టారెంట్ నిర్వాహకులు ముడియం హరికృష్ణ, ఐహెచ్‌డబ్లూఎం వైస్ ప్రెసిడెంట్ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో గ్రంథాలయం

మైదుకూరు మార్చి 26, ప్రభాతవార్త



మైదుకూరు మున్సి పాలిటీ పరిధి కడప రోడ్డులో పట్టణానికి నడి బొడ్డులో పాఠకు లకు అతి సమీపంలో గల గ్రంధా లయం శిధిలావస్థలో ఉందని ఎప్పుడు పడిపోతుందో తెలియని పరిస్థితిలో ఉందని పాఠకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజు ఇక్కడకు దాదాపు 100మంది పాఠకులు వస్తుంటారు.వారికి సరైన వసతులు కల్పించవలసిన గ్రంధా లయ శాఖ మరియు మునిసిపల్ అధికారులు చూచి చూడనట్లున్నా రని పాఠకులు అన్నారు. దాని వలన గ్రంధాలయంలో ఉన్న కొన్నివేల పుస్తకాలు చెదులు పట్టి పోతున్నాయి కాబట్టి వెంటనే అధికారులు కలగచేసుకొని శిదిలా వస్థలో ఉన్న భవనంను పడగొట్టి నూతన గ్రంధాలయ భవనం నిర్మించవలసినదిగా కోరుతున్నాము.

## 29న వారపుసంత బస్టాండ్‌ల వేలం

పెద్దమండ్యం మార్చి 26 ప్రభాతవార్త

ఈనెల 29న బుధవారం వారసంత, బస్టాండ్‌కు వేలం పాట నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్‌బాషా, కార్యదర్శి జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున వేలంపాట స్థానిక గ్రామ సచివాలయంలో మద్యాహ్నం 2గంటలకు నిర్వ హించడం జరుగుతుందని అన్నారు. వేలంపాటలో పాల్గొనేవారు దారావత్తు కింద వారపుసంతకు,లక్షరూపాయలు,బస్టాండ్‌కు,50వేలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొన వచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు గుర్తిం చి వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

## ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకలు

బద్వేలు మార్చి 26, ప్రభాతవార్త



పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఆదివారం ఆల్ ఇండియా కళా రంగం సకల వృత్తుల కళా రంగం ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధు లుగా ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ రంగం డైరెక్టర్ బండారు లక్ష్మీదేవి బండారు సూర్యనారాయణ ఆల్ ఇండియా కళా రంగం వ్యవస్థాపక అధ్యక్షులు మాడుగుల సుధీర్ జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి, ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ సి కార్పొరేషన్ డాక్టర్ హెచ్ వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో నాటక ఆటకాడమీ డైరెక్టర్ బండారు సూర్యనారాయణ మాట్లాడుతూ సంగీతం, సాహిత్యం, నాటకాలు మరింత ప్రోత్సహించే దిశగా అడుగులు వేస్తున్నామని అర్హత ఉన్న కళాకారులు అంద రికీ గుర్తింపు కార్డులు ఇవ్వడంలో నా వంతు కృషి చేసి కార్డులు అందచేసాము అన్నారు. అంబవరం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సంగీతం సాహిత్యం వ్యక్తి త్వానికి పునాదు లాంటివని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మాడుగుల సుధీర్ మాట్లాడుతూ కనుమరుగవు తున్న కళలను సంరక్షించ డానికి మరింత ముందుకు తీసుకుపోయే దిశగా ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. కార్య క్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకట సుబ్బయ్య మాట్లా డుతూ రానున్న కాలంలో సంగీత కళాకారులకు నా వంతు సహాయ సహ కారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా కళారంగం జిల్లా అధ్య క్షులు బద్వేలు రవితేజ ఉపాధ్యక్షులు బసిరెడ్డి పోలిరెడ్డి చెంచురెడ్డి ఉపాధ్యా యులు సింహరాయులు చింతమిరెడ్డి రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో దరఖాస్తు చేసుకోండి : ఎంఇఒ

రాయచోటి మార్చి 26, ప్రభాతవార్త

ప్రవేట్ పాఠశాలల్లో ప్రవేశాలకు గాను దరఖాస్తు చేసుకోవాలని ఎంఇఒ రమాదేవి కోరారు. రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆర్టిఇ యాక్ట్ 12(1)సి ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతి చదువుతున్న ఎస్సి, ఎస్సి, ఎస్టి, బిసి వెనుక బడిన ఒసి విద్యార్థులకు 25 శాతం రిజర్వేషన్ 2024 సంవత్సరం ప్రవేశాలకుగాను సిఎస్సి లాగిన్ నమోదు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 13 వరకు ఈ లాగిన్ తెరవబడి ఉంటుందని అన్నారు. ఏప్రిల్ 13న మొదటి రౌండ్ లాటరీ ద్వారా ఎంపికవుతారని అలా ఎంపికైన విద్యార్థులు ఏప్రిల్ 15 నుంచి 21వతేదీ లోపల ఎంపిక చేసుకున్న పాఠశాలల్లో చేరాల్సి ఉంటుందని తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 26, ప్రభాతవార్త



స్థానిక నెహ్రూరోడ్డులోని శ్రీ వేదవ్యాస డిగ్రీ కాలేజి ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో రెండవ రోజు దొరసానిపల్లె గ్రామములో విద్యార్థులు స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. మన చుట్టూ ఉన్న పరిసర ప్రాం తాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యాన్ని పరిరక్షించుకుందామని కర స్పాండెంట్ నాగేశ్వరరెడ్డి అన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గ్రామంలోని ప్లాస్టిక్, హాని కర వ్యర్థాలను సేకరించి వాటిని చెత్త కుండిలో వేయడం జరిగింది. కళాశాల ప్రెసిడెంటు జి. సుదర్శన రెడ్డి మాట్లాడుతూ గ్రామము మొత్తం శుభ్రం చేయ డంలో విద్యార్థులు కృషి అభినందనీయమన్నారు. కార్య క్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామలక్ష్మి రెడ్డి విద్యార్థులకు పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమములో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు కె. నాగరాజ, ఎస్.పి. యాసిన్ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో అన్నదానం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 26, ప్రభాతవార్త



పద్మభూషణ్ మెగా స్టార్ పవర్‌స్టార్ ఫ్రెండ్స్ సేవాసమితి ఆధ్వ ర్యంలో ఆదివారం గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ జన్మదిన వారోత్స వాలలో భాగంగా స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమం నందు అన్న దాన కార్యక్రమం నిర్వహిం చారు. శ్రీ రవీంద్ర హై స్కూల్ హెడ్మాస్టర్ ఖాదరవల్లి మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి తనయుడు రామ్‌చరణ్ తేజ ఎప్పుడు ఎల్లవేళలా సేవా కార్యక్రమా లు వాళ్ళు బాగా చేస్తారని, మెగా అభిమానులు కూడా ఇటువంటి కార్యక్రమం చేయడం గొప్ప విషయం ఎప్పుడు మెగా అభిమానులు సేవా కార్యక్రమాలు చేయాలని సూచించా రు. కార్యక్రమంలో మెగా ఫ్యామిలీ అభిమానులు రామారావు, జిలాన్ భాష, మణి, షరీఫ్ టైర్లు, బాబు రావు, ఇమామ్, కే మధు చిరు రాయల్, చంద్రధర్, నందా మెగా శ్యామ్,రాజు, చిన్న,శంకర్, చల్లా రవి శంకర్, చెన్నారంగా,సాగర్, చోటు ప్రవీణ్, రవికుమార్, నెట్ బాష, కేశవ, సుబ్బారెడ్డి, కమల్, సుబ్బరా యుడు, ఖాదర్ వల్లి, రాము పాల్గొన్నారు.

### పేరు మార్చుకోబడినది

దూదేకుల ఖలీలు (old name) s/o. దూదేకుల మౌలాలి, దూదే కుల ఖలీల్ (new name) s/o, దూదేకుల మౌలాలి, H.no. 15/ 145 లింగారెడ్డి కొట్టాలు గ్రామం, గోపవరం పంచాయతీ, ప్రొద్దుటూ రు మండలం కడప జిల్లా pin-51 6360 ఆంధ్రప్రదేశ్. మార్చు కోవ డం జరిగింది. కావున గమనించగలరు.

## 29న వారపుసంత బస్టాండ్‌లకు వేలం

పెద్దమండ్యం మార్చి 26 ప్రభాతవార్త

ఈనెల29న బుధవారం వారసంత, బస్టాండ్‌లకు వేలంపాటనిర్వహించడం జరుగుతుందని సర్పంచ్‌బాషా,కార్యదర్శిజగన్‌లు ఒకప్రకటనలో తెలిపారు. కావున వేలంపాట స్థానికిగ్రామ సచివాలయంలో మద్యాహ్నం2గంటలకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వేలంపాటలో పాల్గొనేవారు దారావత్తు కింద వారపుసంతకు,లక్షరూపాయలు,బస్టాండ్‌కు,50వేలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చని తెలిపారు.ఈఅవకాశాన్ని మండలప్రజలు గుర్తించి వేలంపాటలో పాల్గొవాలని కోరారు.

## టౌన్‌బ్యాంకు సేవలు అమోఘం

### సాధారణ సమావేశంలో శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి

మదనపల్లె, మార్చి 26 ప్రభాతవార్త :



పట్టణ కోఆపరేటీవ్ టౌన్‌బ్యాంకు ప్రధాన కార్యాలయంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం బ్యాంకు పర్సన్ ఇన్‌చార్జ్, డివిజనల్ కోఆపరేటీవ్ అధికారి ఎం.శ్యామ్‌ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టౌన్‌బ్యాంకు సేవలు సంతృప్తిని ఇచ్చాయని కొనియాడారు. బ్యాంకు డిపాజిట్లు 86.25కోట్ల రుపాయలు, సభ్యుల నుంచి రావాల్సిన అప్పులు రూ.61.23కోట్లుగా తేల్చారు. బ్యాంకు నిధులు రూ.9.38కోట్లు కలవని తెలిపారు. బ్యాంకు అప్పుల వసూలలో రిజర్వుబ్యాంకు వారి నిబంధనల మేరకు వసూలు చేయాల్సి ఉన్నదని ఖాతాదారులు కంతులు మీరిన అప్పులను వెంటనే చెల్లించాల్సిందిగా కోరారు. బ్యాంకులో బంగారు నగలు తాకట్టుపై రోజువారి సదుపాయం కల్పించబోతున్నట్లు తెలిపారు. రూ.25లక్షలు వరకు అప్పు మంజూరు చేయవచ్చునని తెలిపారు.సమావేశంలో ఖాతాదారులకు బ్యాంకు చేస్తున్న సేవలపై ఆయన సంతృప్తి చెందారు.సమావేశంలో బ్యాంకు సిఈఓ పివి.ప్రసాద్, మేనేజర్లు సుధారాణి, జయచంద్రనాయుడు, రవించ్రారెడ్డి, రాధిక పాల్గొన్నారు.

## రాజస్థాన్ రాష్ట్ర వైద్యులకు సంఘీభావం

### నల్లబ్యాడ్జిలతో నేడు మదనపల్లెలో వైద్యుల నిరసన

మదనపల్లె, మార్చి 26 ప్రభాతవార్త :



రాజస్థాన్ ప్రభుత్వం ప్రైవేటు వైద్యులకు వ్యతిరేకంగా ఇటీవల ప్రవేశపెట్టిన రైట్‌టు హెల్త్ అనే పేరుతో బిల్లును తక్షణం ఉపసంహరించుకోవాలని రాష్ట్ర వైద్యులు సంఘీభావం తెలిపారు. రాజస్థాన్‌లో డాక్టర్లపై పోలీసులు చేస్తున్న దౌర్జన్యాలను అరాచకాలను వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ల మద్దతుగా దేశవ్యాప్తంగా నల్లబ్యాడ్జిలను ధరించి నిరసన తెలిపారు. 27న మదనపల్లెలోని వైద్యులందరూ నల్లబ్యాడ్జిలను దరించి నిరసన తెలపనున్నట్లు డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి తెలిపారు. డాక్టర్లపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని లేనిపక్షంలో నిరసనలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. నిరసన కార్యక్రమంలో డాక్టర్ వెంకటరమణారెడ్డి, డాక్టర్ ప్రశాంత్, పవన్, డాక్టర్ ఆనంద్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీలు పాల్గొనున్నట్లు తెలిపారు.

## మదనపల్లెలో మహర్షి విగ్రహానికి పూజలు

### సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

మదనపల్లె, మార్చి 26 ప్రభాతవార్త :



గత ఏడాదన్నర దశాబ్దకాలంగా వాల్మీకిబోయలు ఎదురుచూస్తున్న ఎస్‌టి రిజర్వేషన్‌పై ఇచ్చిన మాట నిలబెట్టుకొన్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘం నాయకులు ఆనంద్, రాధాక్రిష్ణ, పాకాల హరి, కులపెద్దలు కలసి మహర్షి విగ్రహానికి పూజలు నిర్వహించారు. అనంతరం సిఎం, మంత్రి, ఎంపి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకిబోయల స్థితిగతులపై ఏకసభ్య కమీషన్ శ్యాముల్ ఆనందకుమార్ బృందంచే పూర్తిస్థాయిలో అధ్యయనం చేయించి నివేధికలపై కేబినేట్ ఆమోదం అసెంబ్లీ తీర్మాణం చేసి చట్టబద్దత చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వాల్మీకిసంఘం నాయకులు బసప్ప, గంగిరెడ్డి, శంకర, సూరి, కీర్తిక్, రాము, కనుగొండ శ్రీనివాసులు, బసినికొండ చలపతి, వెంకటస్వామి, శివరాజ్, గణేష్, రమణ, హరి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈతకెళ్లి కానరాని లోకాలకు

### నీటమునిగి బాలుడు మృతి

మదనపల్లెక్రైం. మార్చి 26 ప్రభాతవార్త :



స్నేహితులతో కలసి సరదాగా ఈతకెళ్ళిన బాలుడు ప్రమాదవశాత్తు నీటి మునిగి మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన ఆదివారం మదనపల్లెలో చోటు చేసుకొంది. పట్టణంలోని కృష్ణానగర్‌కు చెందిన నిమ్మా మహేష్ కుమారుదు ఎన్.పండు(13) స్థానిక జడ్పిహైస్కూల్‌ల్లో ఏడవ తరగతి చదువుతున్నాడు. ఈ నేపథ్యంలో ఆదివారం స్నేహితులతో కలసి ఈత నేర్చుకునేందుకు కోళ్ళబైలు పంచాయితీ మామిడిగుంపులవారిపల్లె సమీపంలోని ఓ చెరువులోకి వెళ్ళాడు. అయితే బాలుడు ఒక్కసారిగా నీటిలో ముగిగిపోవదంతో ఈత అడుతున్న స్నేహితులు గట్టుకు చేరుకొన్నారు. కాపాడాలని గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు చెరువు వద్దకు పరుగులు తీశారు. చెరువులోకి దిగి గాలింపు చర్యలు చేపట్టారు. చాలా సేపటి వరకు గాలించి పండు మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ క్రమంలో బాలుడుకుటుంబ సభ్యులు చెరవు వద్దకు చేరుకొని విలపించారు. మహేష్‌కు ఒక కుమారుదు, ముగురు కుమార్తెలు కలరు. ఒక్కగానొక్క కుమారుదు కావడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. తాలూకా పోలీసులు చెరువు వద్దకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి ఘటనపై ఆరా తీశారు. అనంతరం బాలున్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## దాడి కేసులో 6 మందిపై కేసు నమోదు

రాజంపేట అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త

రాజంపేట పట్టణం ఆర్ఎస్ రోడ్డులో శిల్పి ఉషాపై సమీప రక్తసంబంధీకులే శనివారం దాడి చేశారు. ఉషాకు గాయాలు కావడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు రాజంపేట పోలీసులు శిల్పి శివాజి, శిల్పి సరళ, తరుణ్, ధనుష్, మణెమ్మ, అనంద్‌లపై కేసు నమోదు చేశారు. పదే పదే తమపై ఘర్షణకు దిగుతున్నారని, చాలా కాలంపాటు ఓర్చుకున్నా నిందితుల్లో మార్పు రాలేదని ఫిర్యాదులో పేర్కున్నారు. ఈ మేరకు అర్బన్ పోలీసులు ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హనీఫ్ చేసిన సేవలకు సన్మానం

కలికిరి, మార్చి 26 ప్రభాతవార్త :



కలికిరిమండలం మైనార్టీ జేఏసి అధ్యక్షులు, సభ్యులు చేసిన సేవలకు గుర్తింపుగా ఆదివారం మదనపల్లె ప్రజాచైతన్యస్రవంతి సభ్యుల ఆధ్వర్యంలో హనీఫ్‌కు ఘన సన్మానం జరిగింది. కోవిడ్ 19 సంబవించినపుడు హనీఫ్ కలికిరి మైనార్టీ కోవిడ్ 19 పౌండేషన్ ఏర్పాటు చేసి కులమతాలకు అతీతంగా కరోనాతో మృతి చెందిన 250మంది మృతులకు సొంత ఖర్చులతో అంత్యక్రియలు జరపడం జరిగింది. కోవిడ్‌తో మృతి చెందిన వారిపట్ల కుటంబసభ్యులు, బంధువులు పట్టించుకొని తరుణంలో మేమున్నామంటూ హనీఫ్ తన సభ్యులతో ముందుకొచ్చి మృతులకు అంత్యక్రియలు జరిపారు. అంతేకాకుండా మృతుల కుటుంబాలకు తమవంతు సాయంగా ఆర్థికసాయం చేశారు. గతంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సైతం హనీఫ్‌ను శాలువలతో సన్మానించి యువకులు హనీఫ్‌ను ఆధర్శంగా తీసుకోవాలని చంద్రబాబునాయుడు సైతం యువకులకు పిలుపునివ్వడం జరిగింది. ఆదివారం ప్రజాచైతన్యశ్రవంతి సభ్యులు గొల్లపుడి తిరుపతి రావు, రామకోటి ప్రసాద్‌రావు, భవానిప్రసాద్, మానసిక వైద్యనిపుణులు డాక్టర్ రాధిక, ఎంబిడిసిఎం టిఎస్.క్రిష్ణమూర్తి, ప్రముఖ మండల కవి వేంపల్లి అబ్దుల్‌ఖాదర్‌లు హనీఫ్‌ను సన్మానించి జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ జేఏసి సభ్యులు సుబాన్,జావిద్, ఇమ్రాన్, వల్లి, జిహేద్, అఫ్రిద్, మహమ్మద్‌లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

కలికిరి, మార్చి 26 ప్రభాతవార్త:

కలికిరి–కలకడ రోడ్డు మార్గాన ఈనెల 22న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన యసానుల్లా(40) అనే వ్యక్తి శనివారం అర్థరాత్రి తిరుపతి రుయాలో చికిత్సలు పొందుతూ మృతి చెందాడు. మేడికుర్తి పంచాయితీ సన్యాసివారిపల్లెకు చెందిన షేక్ యసానుల్లా ద్విచక్రవాహనంలో కలికిరిలో సొంత పనులపై చూసుకొని పెట్రోల్ నిమిత్తం వస్తుండగా వెనకవైపు నుంచి మరో ద్విచక్రవాహనం అతివేగంగా వచ్చి ఢీ కొట్టడం జరిగింది. దాంతో యసానుల్లాకు భలమైన రక్తగాయాలు తగిలాయి. తిరుపతి రుయాలో చికిత్సలు పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య అమ్మాజి కలరు.

## రాష్ట్ర టిడిపి అధ్యక్షున్ని కలిసిన బిసిసెల్ అధ్యక్షులు

కురబలకోట, మార్చి 26 ప్రభాతవార్త :



రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అచ్చెంనాయుడును రాజంపేట పార్లమెంటరీ బిసి సెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ ఆదివారం కలిశారు. అమరావతిలోని రాష్ట్ర టిడిపి కార్యాలయంలో ఆయన్ను సురేంద్ర యాదవ్ కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి మరిన్ని జన్మదిన శుభాకాంక్షలు జరుపుకోవాలని తెలిపారు. మీరు మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలన్నారు. ఈ సందర్భంగా సురేంద్రయాదవ్ తంబళ్లపల్లె నియోజకవర్గంలోని పార్టీ పటిష్టతను గురించి తదితర విషయాలపై విన్నవించారు.

## ఎన్‌సిసి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

కురబలకోట, మార్చి 26 ప్రభాతవార్త:



ఎన్‌సిసి విద్యార్థులకు త్రివిద దళాల్లో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని 35వ ఆంధ్రా బెటాలియన్ కల్నల్ రంగనాథన్ అన్నారు. ఆదివారం మిట్స్ కళాశాలలో నేషనల్ క్యాండెట్స్‌కార్ప్ విద్యార్థులకు గ్రాడ్యుయేట్ కెరియర్ అపార్టినేటీవ్ ఇన్ ఇండియన్ ఆర్మీడు ఫోర్స్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సిసి విద్యార్థులకు త్రివిదధళాల్లో ఉద్యోగ అవకాశాలకు మెండుగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా ఎన్‌సిసి విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎన్‌సిసి క్యాండిట్స్ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ అవగాహన సదస్సులో వైస్‌ప్రిన్సిపాల్ రామనాథన్, ఎన్‌సిసి అదికారి నవీన్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచి గుర్రప్పను పరామర్శించిన ఎమ్మెల్యే

కలకడ, మార్చి 26 ప్రభాతవార్తః



మండలంలోని కె.దొడ్డిపల్లె గ్రామ పంచాయతీ వైసీపీ మాజీ సర్పంచి గుర్రప్పను ఆదివారం పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో వైసీపీ తరపున గుర్రప్ప తన వంతు సేవలో అందించాలని అందుకే ఆయన వైసీపీ తరపున సర్పంచిగా గెలుపొందాడన్నారు. కలకడ మండలంలో వైసీపీ సీనియర్ నాయకులు గుర్రప్ప ఆరోగ్యం బాగుండాలని రాబోయే ఎన్నికల్లో ఆయన వంతు పార్టీకి కషిచేసి పార్టీ గెలుపుకు తోడ్పడాలన్నారు.

## ఇంటి వద్దకే పశువైద్యసేవలు

కేవి.పల్లె, మార్చి 26 ప్రభాతవార్తః



ఇంటి వద్దకే పశువైద్యసేవలు అందించేలా వైఎస్సార్ సంచార పశు ఆరోగ్యసేవా పధకాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని అత్యవసర పరిస్థితులో ప్రజలు తక్షణ వైద్య సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబరు 962ను సంప్రదిస్తే ఈమొబైల్ వెటర్నరీ క్లినిక్ వాహనం అందుబాటులోకి వస్తుందన్నారు. ఆదివారం మండలంలోని గ్యారంపల్లె పంచాయతీలోని పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు వేయించారు. ఈసందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతున్న సందర్భంగా పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా పంచాయతీ పరిధిలోని ప్రతి పల్లెలో ఉన్నపశువులన్నింటికి టీకాలు వేయాలని సిబ్బందికి సచనలు చేశారు. ఈకార్యక్రమంలో పవన్‌కుమార్, శ్రీనివాసులు నాయుడు, తాతయ , పాడిరైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు బహిరంగ వేలం పాటలు

రామసముద్రం, మార్చి 26 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆవరణలో 28న ఉదయం 10గంటలకు ఎస్ఐ రవీంద్రబాబు ఆధ్వర్యంలో వాహనాలకు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. 21ద్విచక్రవాహనాలు, 1 నాలుగు చక్రాల వాహనం, 1 మూడు చక్రావల వాహనంకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారురు. వేలంపాటల్లో పాల్గొనేవారు జిఎస్‌టి చెల్లించాలన్నారు.

## కలికిరి మైనారిటీ జేఏసీ స్థాపకులు హనీఫ్‌కు సన్మానం

పీలేరు, మార్చి 26 ప్రభాతవార్తః



మదనపల్లెలోని ప్రశాంత్ నగర్‌లో వినూత్న కళా సాహిత్య సామాజిక కార్యక్రమాలను అందిస్తున్న ప్రజా చైతన్య స్రవంతి సంస్థ ఆధ్వర్యంలో కలికిరి మ ండలం మైనారిటీ జేఏసీ వ్యవస్థాపకులు షేక్ హనీఫ్‌ను ఘనంగా ఆదివారం సన్మానించారు. మండలంలోని మైనారిటీ జేఏసీ ద్వారా ఆయన చేసిన సేవలను గుర్తించి ఆయనకు ఘనమైన సన్మానం లభించింది. గత రెండు సంవత్సరాల క్రితం కోవిడ్ వ్యాధితో250 మంది మరణించడం జరిగిందని మతదేహాలకు ముట్టుకోవడానికి సొంత బంధువులు రాని పరిస్థితుల్లో దేవుడి మీద భారం వేసి మానవత్వంతో తమ ఫౌండేషన్ తరపున వారి పద్ధతులు ప్రకారం అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. కలికిరి పట్టణం, మండల పరిధిలో మరెన్ని సేవా కార్యక్రమాలు అందించడంలో ముందు వరుసలో ఉన్న హనీఫ్‌ను గుర్తించి ప్రజా చైతన్య స్రవంతి అధ్యక్షులు గొల్లపూడి తిరుపతిరావు, కామకోటి ప్రసాద్‌రావు, ఆత్మీయ అతిధి కవి వేంపల్లె అబ్దుల్ ఖాదర్, భవాని ప్రసాద్, డాక్టర్ రాధిక, కష్ణమూర్తిచే ఘనంగా సన్మానం లభించింది. ఈసందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ కుల మతాలకంటే మానవత్వమే నన్ను ఈస్థాయికి చేర్చిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మైనారిటీ ఫౌండేషన్ జేఏసీ సభ్యులు జావీద్, సుబహాన్, ఇమ్రాన్, వలి, జాహిద్, అఫ్రీద్ మహమ్మద్‌లు పాల్గొన్నారు.

## దంపతులపై దాడి

మదనపల్లెక్రైం, మార్చి 26 ప్రభాతవార్త :

గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు దంపతులపై దాడిచేసిశారు. వాల్మీకిపురం మండలం నగిరిమడుగు పంచాయితీ చిన్నారంపల్లెకు చెందిన రమణయ్య (50), రమాదేవి(45)లు వ్యవసాయం చేస్తుండేవారు. ఈ నేపధ్యంలో గ్రామంలో ఇటీవల గంగజాతర జరిగింది. అయితే జాతరకు డబ్బులు ఖర్చుపెట్టిన విషయమై శనివారం రాత్రి పెద్దమనుష్యులు మద్య గొడవ జరిగింది. ఇదిలా ఉండగా ఆదివారం రమణయ్య కుమారుదు నాగరాజు ఓ చెరువులో చేపలు పడుతుండగా అదే గ్రామానికి చెందిన రఘు, శీనాలు గొడవ పెట్టుకొన్నారు. దీంతో ఇరువర్గాల మద్య వాగ్వివాదం జరిగింది. అదే విధంగా ఘర్షణకు దారితీసింది. కుమారినికి అడ్డువెళ్ళిన దంతపులపై రఘు, శీనా, అన్నయ్య, వెంకటరణ, లక్ష్మీదేవిలు కర్రలతో దాడి చేశ్శారు. గాయపడిన బాదితులు 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు.

## ప్రైవేట్ లెక్చరర్ల సమస్యలు పరిష్కరించాలి

బద్వేలు, మార్చి 26 ప్రభాతవార్త :



ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేస్తున్న లెక్చరర్ల సమస్యలను పరిష్కరించాలని తెలుగుదేశం నాయకులు నారా లోకేష్‌కు ప్రైవేట్ లెక్చరర్స్ యూనియన్ నాయకులు వెంకటయ్య యాదవ్ వినతిపత్రం సమర్పించారు. పాదయాత్రలో చేపట్టిన నారా లోకేష్‌కు ప్రైవేట్ లెక్చరర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పిస్తూ 4 లక్షల మంది ప్రైవేట్ లెక్చరర్లు విద్యాసంస్థలలో పని చేస్తున్నారన్నారు. వారికి చట్ట ప్రకారం రావలసిన కనీస వేతనాలు గానీ, పిఎఫ్ గానీ, ఈఎస్ఐ గానీ ఇవ్వడం లేదని, అంతే కాకుండా సంవత్సరం ఫీజులు వసూలు చేస్తూ ప్రైవేట్ టీచర్లకు, లెక్చరర్లకు కేవలం 9 నెలలు లేదా 10 నెలలు మాత్రమే జీతాలు ఇస్తున్నారన్నారు. కనీస భద్రత కూడా లేదని, వీటన్నిటి మీద గతంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా తెలిపినప్పటికీ లెక్చరర్లకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత 4 సంవత్సరాలలో ఎటువంటి హామీ నెరవేర్చలేదన్నారు.కావున దయచేసి ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడమే కాకుండా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రైవేట్ టీచర్లకు, లెక్చరర్లకు న్యాయం చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ టీచర్లు, లెక్చరర్లు పాల్గొన్నారు.

## సుదర్శన్‌శర్మకు విశిష్ట పురస్కారం

రైల్వేకోడూరు రూరల్, మార్చి 26 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని ప్రధాన పత్రికలో పనిచేసి సంధ్యావందనం అనే మాసపత్రికను నడుపుకొంటూ బ్రాహ్మణసేవా సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్న సందర్భంలో న్యూఢిల్లీ నందు ఉత్తమ అవార్డును అందుకుంటున్న సందర్భంలో రైల్వేకోడూరు విలేకరులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఢిల్లీలోని ఆదిలీలా ఫౌండేషన్ వాటర్‌సోర్స్ సొసైటి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు సుదర్శన్‌శర్మ తెలిపారు. జాతీయస్థాయిలో ఉగాది వేడుకల్లో విశిష్ట సేవా పురస్కారాలు డాక్టర్ ఆదినారాయణ ముఖ్యఅతిధి భారత రాష్ట్రసమితి రాజ్యసభసభ్యులు లింగయ్యయాదవ్ అందజేశారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాకు చెందిన బండాత్మకూరు సుదర్శన్‌శర్మ జాతీయస్థాయిలో విశిష్ట సేవల పురస్కారాన్ని అందుకొన్నట్లు ఆయన తెలిపారు. పాతికేళ్ల నుంచి బ్రాహ్మణ సేవా సమాజానికి విశిష్ట సేవలను గుర్తించి వారికి అవార్డును ప్రధానం చేసినట్లు సుదర్శన్‌శర్మ తెలిపారు.

## గండికోట ప్రాజెక్టులో పడి యువకుడి ఆత్మహత్య

కొండాపురం, మార్చి 26, ప్రభాతవార్త :



గండికోట ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌లో పడి ఇమాన్యుయల్ (24) అనే యువకుడు ఆత్మహత్య చేసుకుని మృతిచెందాడు. పోలీసుల వివరాల మేరకు గత మూడు రోజుల కిందట ఇమాన్యుయల్ ఇంటి నుండి బయటకు వెళ్లిపోయి కనపడటం లేదని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే పోలీసు సిబ్బంది పాత కొండాపురంలోని పంప్‌హౌస్ వద్ద వెతకడంతో అక్కడ అతని మోటార్‌సైకిల్, సెల్‌ఫోన్, చెప్పులు కనిపించాయి. యువకుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు నిర్ధారణ చేసుకుని రెండు రోజులుగా ప్రాజెక్టు నీటిలో వెతికారు. ఆదివారం మధ్యాహ్నం ఇమాన్యుయల్ మృతదేహం నీటిలో కనిపించడంతో వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. యువకుడు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇమాన్యుయల్‌కు వివాహమై ఏడాది గడిచిందని తెలిపారు.

## మెనూ పాటించని వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

### – ఎస్ఎఫ్ఐ డిమాండ్

పోరుమామిళ్ళ రూరల్, మార్చి 26ప్రభాతవార్త:



పోరుమామిళ్ళ పట్టణంలో ఉన్న ప్రభుత్వ బిసి బాలుర కళాశాల వసతి గృహంను ఆదివారం ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించడం జరిగింది. 90మంది విద్యార్థులు ఉన్నారు. సక్రమంగా మెనూ ప్రకారం విద్యార్థులు ఆహారం పెట్టడం లేదని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ అలాగే విద్యార్థులకి సరైన వస్తువలు కల్పించకుండా నీటి సమస్యలను కూడా ఏమి తెలియని విధంగా వార్డెన్ ప్రవర్తిస్తున్నారన్నారు. భోజనాలు బాగా లేకున్నా విద్యార్థులు వార్డెన్‌ని అడుగగా మీకు ఇది పెట్టడమే ఎక్కువని విద్యార్థులతో అనడం, బెదిరివ్వడం జరుగుతుందనా న్నారు. అలాగే హాస్టల్ గదులలో అన్ని సదుపాయాలు కల్పించకపోవడం, ఫ్యాన్లు, అయితేనేమి, బాత్‌రూమ్ ్స అయితేనేమి కనీసం కసువు కూడా కొట్టించకపోవడం చాలా దారుణమన్నారు. అలాగే విద్యార్థులకు సక్రమంగా మెనూ పెట్టకపోవడం, వారికి ఇచ్చేటువంటి గుడ్లు, అరటి పండుల దరిదాపు ఒకటిన్నర నెలల నుంచి ఇవ్వకపోవడం చాలా దారుణమన్నారు. ఏమన్నా అంటే మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి నున్న ఏం చేసుకోలేదరని విద్యార్థులను బెదిరించడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి వార్డెన్‌పై ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి వార్డెన్ మోహన్‌పై కఠినమై న చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఆందోళన చేపడతామన్నారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వాగిపోరు భానుప్రకాష్, మండల నాయకులు శివ, చెన్నకృష్ణ, భాస్కర్, ప్రసాద్, చరణ్, ఫృధ్వీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

గాలివీడు, మార్చి 26ప్రభాతవార్త:



ఉచిత వైద్య శిబిరాలును ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని ఎంపిపి జల్లా సుదర్శన్‌రెడ్డి కోరారు. ఆదివారం నూలివీడు ఉర్దూ పాఠశాలలో మదనపల్లె ఆధ్య ఆసుపత్రి వారిచే ఏర్పాటు చేసిన కంటి, కిడ్నీ వ్యాధుల కు సంబంధించిన ఉచిత వైద్య శిబిర ప్రనారంబంలో ఎంపిపి పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డాక్టర్ టి. సనత్ రెడ్డి, డాక్టర్ మద్దిరాల పావనిరెడ్డిలు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడంపై ఎంపిపి అభినందించారు.

### వైద్య శిబిరానికి విశే స్పందన :

వైద్య శిబిర నిర్వహణపై గ్రామీణ ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల పల్లెలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించడంతో వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యాధికారులు 400 మందికి వైద్యసేవలు అందించడంతో పాటు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేయడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఉమాపతి రెడ్డి, ఉమా ప్రభాకర్, ఎంపిటి సిలు అనూనుల్లా, గడ్డం చంద్ర ప్రకాష్‌రెడ్డి, వైకాపా నాయకులు, జనార్ధన్‌రెడ్డి, మద్దిరాల భానుమూర్తిరెడ్డి, జల్లా ధనుంజయరెడ్డి, చిపాటి

## గ్రామ దేవత గంగమ్మ తల్లికి బోనాలు

రామాపురం, మార్చి 26ప్రభాతవార్త:



మండలంలోని కసిరెడ్డిగారిపల్లి పంచాయతీ సూర్యనారాయణపురంలో ఆదివారం గ్రామ దేవత గంగమ్మ తల్లికి గ్రామస్తులు ఘనంగా బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ప్రతి ఏడాది చైత్రమాసంలో గ్రామదేవతకు బోనాలు సమర్పించడం జరుగుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ బోనాల జాతరకు మహిళలు అధిక సంఖ్యలో, బాలయ్య, గంగయ్య, వెంకటేశ్వర్లు, రమణ, లక్ష్మయ్య, సురేష్, కిషోర్, రాంప్రసాద్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కూలేందుకు సిద్ధంగా చింతచెట్టు

### అధికారుల స్పందన కరవు

చిట్వేలి, మార్చి 26 ప్రభాతవార్త



చిట్వేలి గ్రామ పరిధిలోని చర్చికి సమీపాన సమాధుల వద్ద ఉన్న అత్యంత వయస్సు కలిగిన చింతచెట్టు లోన చెదలు పట్టి రెండుగా చీలిపోయి కూలేందుకు సిద్ధంగా ఉందని మానవహక్కుల డివిజనల్ సెక్రటరి వరుణ్‌కుమార్‌రాజు, మండల జనరల్ సెక్రటరి రాములు ఆరోపించారు. ఈ మేరకు వారు ఆదివారం పత్రికా ముఖంగా మాట్లాడుతూ ప్రధాన రహదారిలో ఉన్న ఈ చెట్టు ప్రస్తుతం వర్షాలు, గాలులు వీస్తుండడం మూలంగా చెట్టు అంతయు అటు ఇటు ఊగుతూ ఉందని, ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో భయంగా ఉందని అన్నారు. చుట్టుపక్కల వ్యాపార సముదాయాలు, ఇళ్లు ఉన్నాయని అన్నారు. చరవాణి ద్వారా ఆర్అండ్‌బి అధికారులకు తెలియపరిచినప్పటికి చలనం లేదని, ప్రమాదం జరిగితేగాని పట్టించుకోరా? అన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. ప్రధాన రహదారి కావడంతో ప్రయాణికులు, పాదచారులు, వాహనదారులు రద్దీగా ఉంటారన్న విషయం గుర్తించి అధికారులు వెంటనే చెట్టును తొలగించేందుకు చేపట్టాలని వారు, స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

## మండిపల్లి భవన్‌లో ఘనంగా అచ్చంనాయుడు జన్మదిన వేడుకలు

రాయచోటి టౌన్, మార్చి 26 ప్రభాతవార్త



రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీ మండిపల్లి భవన్ లో ఆదివారం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు కేక్ కట్ చేసి టపాకాయలు పేల్చుతూ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని టిడిపి కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు

## 4 సంవత్సరాలుగా మంచినీటి చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం - వైసీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యా రెడ్డి

బద్వేలు అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త :



బద్వేలు పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయం తరుపున గత 4 సంవత్సరాలుగా ఎస్సీ హాస్టల్ ప్రక్కన మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటుచేసి ప్రజల దాహార్తిని తీర్చే విధంగా ఆలయ కమిటీ వారు ముందుకు రావడం ఎంతో అభినందించదగ్గ విషయం అని వైఎస్సార్ సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యా రెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి, కన్వీనర్ ఈగ యద్దారెడ్డి, ఏపి సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందరరామి రెడ్డి, బార్ అసోషియేషన్ అధ్యక్షులు పి.వి.ఎస్.ప్రసాద్, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు గోపాలస్వామి, సాయికృష్ణతో పాటు పలువురు నాయకులు అన్నారు. ఆదివారం సిద్దవటం రోడ్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని యువ నాయకులు దేవసాని ఆదిత్యా రెడ్డితో పాటు పలువురు నాయకుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి అనంతరం పాదాచారులకు మజ్జిగవితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన పలువురు నాయకులకు ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ, నిమ్మకాయల గురివిరెడ్డి, తాతనబోయిన వెంకటసుబ్బయ్య, శివారెడ్డి, మాడపూరు వెంకటరమణ, కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి, శాలువాతో సత్కరించి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమానికి హాజరైన యువ నాయకులు ఆదిత్యారెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డితో పాటు పలువురు మాట్లాడుతూ రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ప్రజల దాహార్తిని తీర్చే విధంగా కూల్ ఫ్రిజ్ ద్వారా చలివేంద్రాన్ని నిర్వహించడం సంతోషకరం అన్నారు. ప్రతి ఒక్కరికీ ఉచితంగా మంచినీటిని అందించి దాహార్తిని తీర్చే విధంగా చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి, డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు సింగసాని శివయ్య, గానుగపెంట రమేష్ బాబు, నిమ్మకాయల గురివిరెడ్డి, రాగిమాను ప్రతాప్ కుమార్, కౌన్సిలర్లు భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి, దుద్దుకూరు సత్యనారాయణ, సరిటాల మౌలాలి, చాపాటి సాయి, జగన్‌మోహన్ రెడ్డి, చక్కా సుదాకర్, చంద్రమోహన్, ఫ్రూట్స్ షఫి, కొలిశెట్టి సత్యనారాయణ, సూరే వెంకటసుబ్బయ్య, కుంజేటి చంద్రశేఖర్, బండారు సురేష్ బాబు, వల్లంకొండు వెంకట రాఘవేంద్ర, అనిత్, మాడపూరు హరి, ఖాదర్ వల్లి, వైసీపీ నాయకులుతో పాటు పలువురు వార్డు ప్రజలు, మున్సిపల్ మేస్త్రీలు విష్ణు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలంటే భయం వద్దు

వేంపల్లె, మార్చి 26, ప్రభాతవార్త :




పరీక్షలు అంటే భయపడవద్దని, ప్రశాంతంగా పరీక్షలు రాసి పదో తరగతి లో మంచి మార్కులు సాధించాలని వేంపల్లె మండల విద్యాశాఖ అధికారి బండి వీరారెడ్డి అన్నారు. వేంపల్లెలోని ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఇప్పటికే ఎన్నో మాదిరి పరీక్షలు పాఠశాలలో రాసి ఉంటారని, పబ్లిక్ పరీక్షలను కూడా అదే విధంగా భావించి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆయన అన్నారు. పాఠశాల వ్యవస్థాపకులు గుజ్జుల కృష్ణారెడ్డి మాట్లాడుతూ పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి విద్యార్థులు పాటించాల్సిన మెళకువలను తెలిపారు. కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి మాట్లాడుతూ పదో తరగతి తరువాత విద్యార్థులు తమ జీవిత లక్ష్యాన్ని చేరుకోవడానికి అనుసరించాల్సిన విధివిధానాలను తెలిపారు. అన్ని సమస్యలకు చదువు ఒక్కటే ఏకైక పరిష్కారమని అన్నారు. ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని అందుకు అనుగుణంగా శ్రమించి విద్యార్థులు తాము అనుకున్న గమ్యాన్ని చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ దుర్మార్గాలను తిప్పికొడతాం

పులివెందుల, మార్చి 26, ప్రభాతవార్త :



బీజేపీ దుర్మార్గాలను తిప్పికొడతామని కాంగ్రెస్ పార్టీ పులివెందుల ఇన్‌ఛార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్‌గాంధీపై అనర్హత వేటును వ్యతిరేకిస్తూ పులివెందులలోని నాలుగురోడ్ల కూడలిలోని మహాత్మాగాంధీ విగ్రహానికి ఆదివారం ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ విగ్రహం ఎదుట ఆ పార్టీ శ్రేణులతో కలిసి నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఒక చిన్న కారణంతో సూరత్ మేజిస్ట్రేట్ రాహుల్‌కు రెండేళ్ల జైలు శిక్ష విధించడం దురదృష్టకరం అన్నారు. ఈ విధంటా చీటికి మాటికి అయినదానికి, కానిదానికి చొన్న పొరపాట్లకు శిక్షలు వేస్తూ పోతే రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు అందరు జైలులో ఉండాల్సి వస్తుందన్నారు. ప్రధానిమోదీ కాంగ్రెస్ ముక్తభారతిని నెహ్రూలు కుటుంబీకులపై అనేకమార్లు విమర్శలు చేసిన విషయాలను శ్రీనివాసరెడ్డి గుర్తుచేశారు. సూరత్‌కోర్టు అపీలుకు బెయిలు ఇచ్చి నెలరోజులు గడువు కూడా ఇచ్చిందన్నారు. అప్పటి వరకు ఆగకుండా 24గంటల్లోనే రాహుల్ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ పార్లమెంటు సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేయడం దారుణం అన్నారు. రానున్న ఎన్నికలకు బీజేపీ నాయకులకు రాహుల్ ఫోబియా పట్టుకుందన్నారు. బీజేపీ వైఖరి చూస్తోంటే వినాశకాలే విపరీతబుద్ధి అన్న చందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మహేంద్ర, పెద్దసంఖ్యలో కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మమ్మ భౌతిక కాయానికి నివాలు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

రామాపురం, మార్చి 26ప్రభాతవార్త:

మండలంలోని రాచపల్లె పంచాయతీ గంగానేరు క్వార్టర్స్‌కు చెందిన గాలివీటి లక్షుమమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందిన విషయం స్థానికుల సహాయంతో తెలుసుకున్న రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి లక్ష్మమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె మరణంకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు రవీందర్‌రెడ్డి, మధుమోహన్, గంగిరెడ్డి, నాగేంద్రరెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, చాన్‌బాషా, ఖాసింపీరా, రామో మ్మహన్, సుధార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలు వసుదైక కుటుంబంలా ఉండాలన్నదే మోడి లక్ష్యం

## బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎన్.రమేష్‌నాయుడు

రాజంపేట అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త



ప్రపంచ దేశాలన్ని వసుదైక కుటుంబంలా ఉండాలన్నదే ప్రధాని మోడి ఆకాంక్ష, లక్ష్యమని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు పేర్కొన్నారు. కెలంటన్ మలేషియా ఆహ్వానం మేరకు జరిగిన సదస్సులో జి20 ముఖ్య ఉద్దేశ్యాలను రమేష్‌నాయుడు వివరించారు. ప్రపంచం ఆరోగ్యకరంగా, సంతోషంగా ఉండాలంటే యోగా అనుకరించాలని ప్రధాని వివరించిన విషయాన్ని ప్రస్తావించారు. చిరుదాన్యాల వాడకాని న్ ప్రపంచ దేశాలకు అలవాటు చేసిన ఘనత ప్రధాని మోడికే దక్కుతుందన్నారు. కరోనా సమయంలో ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్ అందించిన ఘనత భారత్‌దే అన్నారు. భారత్‌ను వ్యతిరేకించిన తుర్కీ లాంటి దేశాలు భూకంపం దాటికి విలవిలలాడితే మానవత్వంతో సహాయం అందించిన ఉదార దేశం ఇండియా అన్నారు. రష్యా యుద్ధ సమయంలో భారతీయ విద్యార్థులతో పాటు ఇతర దేశ విద్యార్థులను కూడా వారి దేశాలకు సురక్షితంగా చేర్చిన ఘనత కూడా మనదేనన్నారు. ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు అనే నేపథ్యాన్ని వేదాల నుంచి స్వీకరించడం జరిగిందని, జి20 దేశాల సదస్సులో ప్రధాని వెల్లడించిన విషయాలను రమేష్‌నాయుడు పేర్కొన్నారు. అందరి భాగస్వామ్యంతో, అందరి ఆలోచనలను మేధోమథనం చేసి సవాళ్లను అధికమించడమే జి20 ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ సదస్సు కెలంటన్ యూనివర్శిటి డీన్ డాక్టర్ మహ్మద్ అజావద్ బిన్ అధ్యక్షతన జరిగింది.

# రూ.1.20 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్

బద్వేలు రూరల్, మార్చి 26 ప్రభాతవార్త :



మండల పరిధిలోని పంగాలపల్లె గ్రామానికి చెందిన వాకమళ్ళ విజయలక్ష్మీ, నరసింహారెడ్డికి లక్షా 20 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ కన్వీనర్ ఈగ యద్దారెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్యశ్రీతో పాటు, సీఎం రిలీఫ్ ఫండ్‌ను మంజూరు చేయడం సంతోషకరం అని, నిరుపేదల పెన్నిది అని, పేదలకు కావలసిన అన్ని వసతులతో పాటు 104, 108 ద్వారా నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలందించే విధంగా కృషి చేస్తూ ఆరోగ్య రీత్యా పరిస్థితులు బాగలేని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో మంది పేదలకు సహాయ సహకారాలు అందిస్తూ పేదల పక్షపాతిగా నిలిచారన్నారు. అంతే కాకుండా ఇటీవల కాలంలో ఎంతో మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు వారికి అవసరమైన అనారోగ్య సమస్యలను దూరం చేయడం హర్షించదగ్గ విషయం అని కొనియాడారు. పంగాలపల్లె గ్రామానికి చెందిన వాకమళ్ళ విజయలక్ష్మి, నరసింహారెడ్డి దంపతులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పంగాలపల్లె చెన్నకృష్ణారెడ్డి, రఘురామిరెడ్డితో పాటు పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా 3వ విడత్ వైఎస్ఆర్ ఆసరా పంపిణీ

పెండ్లిమర్రి, మార్చి 26, ప్రభాతవార్త:

మూడో విడత వైఎస్ఆర్ ఆసరా చెక్కులను సోమవారం ఉదయం 10 గంటలకు కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ జరుగుతుందని పెండ్లిమర్రి మండల అభివృద్ధి అధికారి ఎస్.అల్తాఫ్ హుసేన్ తెలిపారు. అర్హులైన లబ్ధిదారుల ఖాతాలో నేడు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు హాజరవుతారన్నారు.

# మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి

దువ్వూరు, మార్చి 26, ప్రభాతవార్త:




ఏప్రిల్ 3న జరిగే పదో తరగతి పరీక్షలో బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని మండల విద్యాశాఖాధికారి శివజ్యోతి అన్నారు. ఆదివారం దువ్వూరులోని షిర్డీసాయి హైస్కూలు నందు పదో తరగతి విద్యారుథ్దులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పరీక్షలంటే ఎటువంటి భయాందోళనకు గురి కాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలన్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు ఆరు ఉంటాయని అందరూ అవగాహన కలిగి పరీక్ష రాస్తే ఉత్తీర్ణత సాధిస్తారన్నారు. ఎస్సై రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ అవసరమని కావునా బాగా చదివి ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత చెందాలన్నారు. ఈ సందర్భంగా హూస్కూలు విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మేదా విద్యా సంస్థల ఛైర్మన్ నరసింహులు, వైస్‌ఛైర్మన్ లోకేష్, ఉర్దూ కాలేజీ మున్సిపల్ రమణారెడ్డి, మహ్మద్ మస్తాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మస్తాన్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

## - ఒక్కొక్కరికి రూ.50వేలు అందజేత
## - ఉప మండలాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులురెడ్డి

సిద్దవటం, మార్చి 26, ప్రభాతవార్త:



జంగాపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఇద్దరు బాధితులను పరామర్శించి ఒక్కొక్కరికి రూ.50వేలు చొప్పున ఇద్దరికి ఉప మండలాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండలంలోని జంగాలపల్లిలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాధితులను ఆదుకుంటామని ఇచ్చిన హామీ మేరకు రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాలెం లక్ష్మయ్యను పరామర్శించి రూ.50వేలు ఆర్థిక సహాయాన్ని అలాగే కడప నగరంలోని హిమాలయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కోటపాటి ఓబులమ్మను పరామర్శించి రూ.50వేలు ఆర్థిక సహాయాన్ని సిద్దవటం మండల ఉపాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులురెడ్డి అందించారు. బాధితులకు ఎల్లవేళలా తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బొగ్గిడివారిపల్లి ఉప సర్పంచ్ ఎల్లారెడ్డి, వైఎస్ఆర్‌సీపీ మండల యూత్ కన్వీనర్ ఆలం క్రిష్ణ చైతన్య, కుప్పం సుబ్బారెడ్డి, నిమ్మకాయల ప్రసాద్‌రెడ్డి, రామిరెడ్డి, ఓబుల్‌రెడ్డి, ఉమా మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 24 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

రాయచోటి రూరల్, మార్చి 26, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి మండల పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 24 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట, రైల్వేకోడూరు, కలికిరి, కలకడ, గుర్రంకొండ, పెద్దమండెం, ఎర్రావారిపాలెం, కేవీ పల్లి, కదిరి, ఎన్.పి.కుంట తదితర ప్రాంతాల నుంచి వచ్చిన 50 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు అందులో అర్హులైన 24 మంది కంటి రోగులకు ఆపరేషన్లు చేశారు. అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 30 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి ఛైర్మన్ వైవీఆర్ స్వరూప్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ చెన్నూరు అన్వర్ బాషా, కంటి వైద్యులు సురేష్‌బాబు, మహాలక్ష్మి, భార్గవి, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్‌రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్.ప్రసాద్‌కు ఘన సన్మానం

బద్వేలు అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త :



స్థానిక మైదుకూరు రోడ్‌లోని వాసవీ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లో ఆదివారం అపార్ట్‌మెంట్‌లో ఉన్నటువంటి 25 ఆర్యవైశ్య కుటుంబాలు ఇటీవల బద్వేలు బార్ అసోషియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్.ప్రసాద్‌కు ఆత్మీయ ఘన సన్మాన సభ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ సభ్యులు తుమ్మలపెంట సురేష్ బాబు, మాజీ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ కనుమర్లపూటి ప్రసాద్, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సముద్రాల సుబ్బారావు (గురు), దొంతంశెట్టి కిషోర్, పత్తి మురళి, కొప్పర్తి రాధయ్య, చింతకుంట కృష్ణమూర్తి, మదళ్ళపల్లె సునీల్ కుమార్, ముచ్చర్ల సుధాకర్‌రావు, బెస్తవేముల సుబ్బారావుతో పాటు పలువురు అపార్ట్‌మెంట్ సభ్యులు మాట్లాడుతూ సీనియర్ న్యాయవాది, ఆర్యవైశ్య వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు, ఆర్యవైశ్య మహాసభ స్టేట్ లీగల్ సెల్ అడ్వైజర్ పి.వి.ఎన్.ప్రసాద్ ఆర్యవైశ్యుల సమస్యల పట్ల స్పందిస్తూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా గత 30 సంవత్సరాలు పైబడి ఎనలేని సేవలందిస్తున్నారని, అటువంటి వారి సేవలను ఆర్యవైశ్య కమ్యూనిటీలోనే కాకుండా న్యాయవాద రంగంలో కూడా ఎంతో సేవలందిస్తూ పేరు ప్రతిష్ఠలు తెచ్చుకొని నేడు బార్ అసోషియేషన్ అధ్యక్షులుగా నియమితులు కావడం ఎంతో అభినందించదగ్గ విషయం అన్నారు. ఎక్కడ ఎవరికి ఎటువంటి కష్టాలు వచ్చినా వారికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందజేయడమే కాకుండా అనేక దేవాలయాలకు ఆర్థికంగా చేయూతనిస్తూ పలు సంఘాలలో సలహాలు, సూచనలు ఇస్తూ సహకరించడం, ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నైజం కలిగిన న్యాయవాది వారు ఇటువంటి పదవులు మరెన్నో అలంకరించాలని, అమ్మవారు వారికి మంచి ఆయురారోగ్యాలు ఇవ్వాలని పలువురు ఆకాంక్షించారు. అనంతరం పి.వి.ఎన్.ప్రసాద్‌తో పాటు వారి సతీమణి రమాదేవి దంపతులను శాలువా, గజమాలలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్‌లోని పలువురు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

చిట్వేలి, మార్చి 26 ప్రభాతవార్త



గత రెండు రోజులుగా వీస్తున్న ఈదురుగాలుల వల్ల అరటి, మామిడి రైతులు అధికంగా నష్టపోయారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం నాయకులు మలిశెట్టి జతిన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ అకాల వర్షం, గాలుల వల్ల మండల పరిధిలోని రైతులు తీవ్రంగా నష్టపోయారని, పంటలపై ఆశలు పెంచుకున్న రైతుల పరిస్థితి అధ్వాన్నంగా మారిందని అన్నారు. పంట దశలో ఉన్న అరటి, మామిడి రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని తన ఆవేదన వ్యక్తపరిచారు. ఇందులో మలిశెట్టి వెంకటయ్య, చంగయ్య, చలపతి, మణి తదితరులు పాల్గొన్నారు.

# విక్టరి పాఠశాలలో 32వ వార్షికోత్సవం

## అబ్బురపరిచిన చిన్నారుల నృత్యం

రైల్వేకోడూరు రూరల్, మార్చి 26 ప్రభాతవార్త




రైల్వేకోడూరు పట్టణంలోని విక్టరి ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో శనివారం పాఠశాల అధినేతలైన నరసింహారెడ్డి, రామక్రిష్ణారెడ్డిల ఆధ్వర్యంలో 32వ వార్షికోత్సవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాతావరణం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పాఠశాల విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చక్కటి వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రమశిక్షణకు, ఫలితాలకు, పాఠశాలకు మంచి పేరు ఉన్నదని, ఉన్నత భావాలతో పాఠశాలను తల్లిదండ్రుల ఆశీర్వచనాలతో నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం చిన్నారులు పలు సినీ గీతాలకు వేసిన నాట్యం చూపరులను అబ్బురపరిచింది.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహ్మద్, ఉపాధ్యాయులు అనుదీప్, రాము, పుల్లయ్య, బాలాజి, విక్టరి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల రూరల్, మార్చి 26, ప్రభాతవార్త :



పులివెందుల శిల్పారామంలో ఆదివారం సాయంత్రం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. జీవనజ్యోతి హైస్కూల్, పులివెందుల చిన్నారులచే కరస్పాండెంట్ వై.అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో శాస్త్రీయ, వెస్టన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఏకదంతాయ వక్రతుండాయ, ప్రణవాలయ సాహి, తదితర పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రేక్షకుల నుండి విపరీతమైన స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకుడు మస్తాన్, వై.అమర్‌నాథ్ రెడ్డి, పరిపాలనాధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర శిబిరానికి స్పందన

వేంపల్లె, మార్చి 26, ప్రభాతవార్త :



వేంపల్లెలో ఆదివారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర శిబిరానికి మంచి స్పందన లభించింది. కడప పుష్పగిరి కంటి ఆసుపత్రి, పులివెందుల సురక్ష ఐకేర్ సౌజన్యంతో కంటి శిబిరానికి వేంపల్లె పరిసర గ్రామాల నుండి అధిక సంఖ్యలో కంటి సంబంధమైన జబ్బులు ఉన్న వారు వచ్చారు. ఈ సందర్భంగా ఏపీసీసీ మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. సర్వేంద్రియాం నయనం ప్రదానం అని పెద్దలు అన్నారన్నారు. అవి అక్షరాలా నిజమని తెలిపారు. మానవసేవయే మాధవ సేవ అన్నారు. కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు కావలి క్రిష్ణతేజ, డాక్టర్ బాలాంజనేయులు, నవనీశ్వర్‌రెడ్డి, అనీల్‌కుమార్‌రెడ్డి, ఓబుళరెడ్డి, అమర్, ఉత్తన్న పాల్గొన్నారు.

# శ్రీచైతన్య హైస్కూల్‌లో ఫేర్‌వెల్ డే

వేంపల్లె, మార్చి 26, ప్రభాతవార్త :




వేంపల్లెలోని శ్రీచైతన్య హైస్కూల్‌లో ఆదివారం ఫేర్‌వెల్‌డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పదో తరగతి పరీక్ష రాయబోయే విద్యార్థులకు ఆల్‌ది బెస్ట్ తెలిపారు. ఒక నిర్దిష్ట ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. మంచి ఫలితాలు సాధించినప్పుడే మనం ఒక మంచి స్థానానికి చేరుకోగలమని తెలిపారు. బాగా కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రయత్నించాలని అన్నారు. సమాజంలోని గురువు, తల్లిదండ్రుల పట్ల వినయ విధేయత చూపాలని కోరారు. రానున్న పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు. సమగ్రశిక్ష పథక జిల్లా అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసం తోడుంటే దేన్నైనా అధిరోహించగలమని సూచించారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. విద్యార్థులకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టుకతో ఎవరూ గొప్ప వాడు కాదన్నారు. పట్టుదల, క్రమశిక్షణ, అంకితభావం, ఆత్మవిశ్వాసం, మానసిక వికాసం, కృషి ఉంటే మహా పురుషులవుతామని, అప్పుడే మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. కరస్పాండెంట్ చక్రపాణి రెడ్డి, డైరెక్టర్లు చేతన్‌రెడ్డి,చైతన్యరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సామరస్యంగా పరిష్కరించాలి

పులివెందుల రూరల్, మార్చి 26, ప్రభాతవార్త :

బేషజాలకు పోకుండా శ్రీరంగనాథస్వామి మార్కెట్ పేరు వ్యవహారాన్ని సామరస్యంగా పరిష్కరించాలని జిల్లా అధికార యంత్రాంగానికి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పులివెందులలో మార్కెట్ పెట్టినప్పటి నుండి దాన్ని రంగనాథస్వామి మార్కెట్ అనే పేరుతో పిలుస్తున్న విషయం వాస్తవం అన్నారు. బోర్డు కూడా అలాగే రాశారని, ఇప్పుడు దాన్ని రాజశేఖర్‌రెడ్డి పేరు మీద మార్చడం తగదన్నారు. పులివెందులలో ఉన్న రంగనాథస్వామి దేవాలయం మధ్యరంగంగా పేరుగాంచిందన్నారు. ఆ దేవుని పేరు కొనసాగిస్తే వచ్చే నష్టం ఏమిటో మున్సిపల్ పాలకవర్గం, అధికారులు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ విగ్రహాలకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజల మనోభావాలను గుర్తెరిగా వైఎస్ కుటుంబీకులకు కూడా మార్కెట్ పేరు విషయమై పట్టుదలకు పోకుండా సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. పులివెందుల ప్రజలు సోమవారం నిర్వహించనున్న ర్యాలీకి తాము పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు సాధ్యం కాకపోతే టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కెట్‌కు రంగనాథస్వామి పేరును పునరుద్దరిస్తామని ఆయన అన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ తనిఖీ కేంద్రం ప్రారంభోత్సవం

సిద్దవటం, మార్చి 26, ప్రభాతవార్త:



మండలంలోని కడప - చెన్నై జాతీయ రహదారిలోని భాకరాపేటలో వ్యవసాయ మార్కెట్ కమిటీ తనిఖీ కేంద్రాన్ని ఆదివారం మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ దీపం లక్ష్మీదేవి, వైస్ ఛైర్మన్ ముమ్మడి శ్రీధర్‌రెడ్డి, వ్యవసాయ కమిటీ కార్యదర్శి సుజాత, మాజీ సర్పంచ్ కొత్తమద్ది వెంకట సుబ్బయ్య, ప్రారంభోత్సవం చేశారు. భాకరాపేటలో గతంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ తనిఖీ కేంద్రం బంకు వర్షానికి దెబ్బతింది. ఈ విషయాన్ని మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ముమ్మడి శ్రీదర్‌రెడ్డి దృష్టికి వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది తీసుకురావడంతో తక్ష ణమే స్పందించిన ఆయన రూ.1.50లక్షల తన సొంత నిధులతో పక్కా భవ నాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ ముమ్మడి శ్రీదర్‌రెడ్డి ఆవిష్కరించి పూజలు నిర్వహించారు. అనంతరం మార్కెట్ కమిటీ సెక్రటరీలు సుజాత, డైరెక్టర్లు కలిసి ఛైర్‌పర్సన్ దీపం లక్ష్మీదేవిని, వైస్ ఛైర్మన్ శ్రీధర్‌రెడ్డిలకు శాలువా కప్పి పూలమాలలతో సన్మానించి పుష్పగుచ్చాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేవీ సుబ్బయ్య, వైఎస్ఆర్‌సీపీ రైతు విభాగం మండల కన్వీనర్ పల్లె, సుబ్బరామిరెడ్డి, బొగ్గిడివారిపల్లె, ఉప సర్పంచ్ ఎల్లారెడ్డి, నాగం మురళీమోహన్‌రెడ్డి కొత్తమద్ది ప్రదీప్ సాగర్, దిలీప్, రామ్మూర్తి నాయుడు, రామిరెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

# మళ్లీ రోడ్డు ఎక్కిన మురికి నీరు

దువ్వూరు, మార్చి 26, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులో మురికి నీరు ఎలా వెళ్లాలో తెలియక మళ్లీ రోడ్డు వెంబడి ప్రవహిస్తూ వాహనదారులు, పాదాచారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే కేసీ కాలువ నుంచి పోలీసు స్టేషన్ వరకు గతంలో నిర్మించిన మురికి కాలువ నీరు కేసీ ఉప కాలువలో వెళ్లేది. అయితే పోలీసు స్టేషన్ సమీపంలో రైతులు తమ పొలాల్లోకి మురికి నీరు వస్తోందని అక్కడ అడ్డుకట్ట వేయడంతో ఆ నీరు రోడ్డుపైకి వస్తోంది. గతంలో పంచాయతీ అధికారులు రోడ్డుపైకి వచ్చిన నీరు మళ్లించేందుకు రోడ్డు వెంబడి చిన్న కాలువను ఏర్పాటు చేశారు. అయితే ఆ కాలువకు ఎదురుగా ఉన్న గృహాల వారు తమకు అడ్డంగా ఉందని భావించి ఆ కాలువను మట్టితో పూడ్చారు. దీంతో మురికి నీరు పీఎస్ నుంచి సుమారు 600 మీటర్ల పొడవునా రోడ్డు వెంబడి ప్రవహిస్తోంది. రోడ్డుపై వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారు.మురికి వెళ్లేందు కు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు వేడుకుంటున్నారు. పంచాయతీ అధికారులు మురికి నీరు ఏర్పాటు చేయాలని దువ్వూరు ప్రజలు కోరుతున్నారు.

# బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం

## ప్రజల దాహార్తి తీర్చే విధంగా చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం
## - అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు

బద్వేలు, మార్చి 26 ప్రభాతవార్త :



వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చే విధంగా చలివేంద్రాలు ఏర్పాటుచేయడం సంతోషకరం అని అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పట్టణంలో మొట్టమొదటి సారిగా బలిజ సేవా సంఘం అధ్యక్షులు దద్దం వెంకటేశ్వర్లు (డివి), సెక్రటరి కొర్రపాటి సురేంద్రతో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పట్టణంలోని పోరుమామిళ్ళ రోడ్ కూరగాయల మార్కెట్ వద్ద ఏర్పాటుచేసిన నూతన చలివేంద్రాన్ని అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కత్తి వెంకటరమణ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉచిత కూల్ మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. మరి కొందరు ముందుకొచ్చి వేసవి కాలంలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చే విధంగా కృషి చేయాలని, అనంతరం చలివేంద్రం ఏర్పాటుచేసిన బలిజ సేవా సంఘం సభ్యులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సీఐ, ఎస్ఐలను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బలిజ సేవా సంఘం మాజీ అధ్యక్షులు రాగిమాను ప్రతాప్ కుమార్, కొంకుల రాంబాబు, సింగసాని శివయ్య, ఆవుల శ్రీనివాసులు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు వెంకట్, కూరగాయల మార్కెట్ అసోషియేషన్ అధ్యక్షులు దర్మిశెట్టి శ్రీనివాసులు రాయల్ (అశోక్), సింగంశెట్టి వెంకట సుబ్బయ్య, కమిటీ సభ్యులు ఎల్ఐసి సుబ్బారావు, చిన్ని సుబ్బారావు, బాసికాల శీను, వాయిలేటి సుమంత్, కొంకుల రమణ, పండుగాయల శ్రీనివాసులు, గుమ్మళ్ళ శ్రీనివాసులు, పండుగాయల రమణయ్యతో పాటు పలువురు బలిజ సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.